**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

RNI : APTEL/2015/62250

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు వార పత్రిక

గుంటూరు

సంపుటి : 02  సంచిక : 249  ఆదివారం 24- 05 - 2026  పేజీలు : 8  వెల. 2/-

**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

### భారత్-అమెరికా సంబంధాలపై

## కీలక చర్చలు..



**మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో భారత్ పర్యటన తొలి రోజే ప్రధాని నరేంద్ర మోదీతో న్యూఢిల్లీలో కీలక సమావేశం నిర్వహించారు. దాదాపు గంటకు పైగా సాగిన ఈ భేటీలో కీలక అంశాలు చర్చకు వచ్చినట్టు సమాచారం. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం, రక్షణ, వాణిజ్యం, ఇండో-పసిఫిక్ భద్రత అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం రుబియో ముందుగా కోల్‌కతాకు చేరుకుని మథర్ థెరిసా స్థాపించిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీ ప్రధాన కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఢిల్లీకి చేరుకుని ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. రుబియో భారత పర్యటనలో ముఖ్యంగా క్వాడ్ భాగస్వామ్యం, చైనా ప్రభా వం, సరఫరా గొలుసులు, రక్షణ సహకారం, ఇంధన భద్రత వంటి అంశాలు ప్రధాన చర్చగా మారాయి. భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ పర్యటన లక్ష్యంగా విశ్లేషకులు భావిస్తున్నారు ఇరు దేశాల మధ్య భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందిం చడంపై ప్రధాని మోదీ  అమెరికా విదేశాంగ మంత్రి రుబియో మధ్య చర్చలు జరిగినట్టు భారత్ లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించా రు. అలాగే స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్‌ను ముందుకు నడిపించే మార్గాలపై కూడా ఇరువురి మధ్య ఫలవంతమైన చర్చలు జరిగినట్టు తెలిపారు.

### జగన్‌కు సీఎం చంద్రబాబు

# మాస్ వార్నింగ్

**చిత్తూరు జిల్లా, మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు  సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ నంగనాచిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలేనని విమర్శించారు. మాజీ మంత్రి వివేకా హత్యకేసులో తనపై దుష్ప్రచారం చేశారని ఆగ్రహించారు. బాబాయ్ హత్యలో తనపై నారాసుర రక్త చరిత్ర అని ప్రచారం చేశారని దుయ్యబట్టారు. డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను చంపిన ఎమ్మెల్సీ అనంతబాబుకు.. జగన్ సన్మానం చేశారని సెటైర్లు గుప్పించారు. తల్లి, చెల్లిని చూడనివారు ప్రజలకు మంచి చేస్తారా..? అని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. యాదమర్రి ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు.

**అభివృద్ధిని చూసి గొడ్డలి పార్టీ ఓర్వలేకపోతోంది..**

ఏపీ అభివృద్ధిని చూసి గొడ్డలి పార్టీ ఓర్వలేకపోతోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. అమరావతిపై గొడ్డలి వేటు వేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అని విమర్శించారు. అసత్య ప్రచారాలతో జగన్ అండ్ కో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా? అని ప్రశ్నించారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి రోజుకో నాటకమాడుతున్నారని విమర్శించారు. జగన్ అధికార దాహానికి తల్లి, చెల్లి అతీతం కాదని అన్నారు.హిందూ ధర్మం, దేవాలయాలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.



**జగన్.. ముందు నీ ఇంట్లో సమస్యలు చూసుకో..**

మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు పాస్టర్లతో డ్రామాలు చేయిస్తున్నారని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. రప్పా.. రప్పా అని జగన్ కటౌట్లకు జంతువుల రక్తం చల్లుతున్నారని విమర్శించారు. తన దగ్గర తోకజాడిస్తే కట్ చేస్తా.. ఇక్కడుంది 1995 నాటి జదీచీ అని

2 లో



### నన్ను తెలివితక్కువవాడని పిలవకండి: ట్రంప్

**మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తనను తెలివి తక్కువ వాడు  అని పిలవొద్దని, కావాలంటే ప్రతిభా వంతుడైన నిరంకుశ నియంత అని పిలుచు కోండని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. శుక్రవారం న్యూయార్క్‌లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్న ట్రంప్ తన మానసిక సామర్థ్యం గురించి మాట్లాడారు. తనను ఎవరైనా తెలివి

2 లో

## 10 ఏళ్ల బాలిక హత్యా ఘటన.. స్పందించిన సీఎం విజయ్



**కోయంబత్తూరు,మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమిళనాడులో దారుణ ఘటన చోటుచేసుకుంది. సరకుల కోసం బయటకు వెళ్లిన 10 ఏళ్ల బాలిక హత్యకు గురైంది. గురువారం సాయంత్రం కనిపించకుండా పోయిన బాలిక.. శుక్రవారం శవమై కనిపించింది. సూలూరు ప్రాంతంలోని కన్నంపాలయం సరస్సు సమీపంలో శుక్రవారం గాయాలతో బాలిక మృతదేహం లభ్యమైంది. ఆమెను అపహరించి, ఆ తర్వాత హత్య చేశారనే ఆరోపణలపై పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ స్పందించారు. ఇలాంటి ఘటనలను సహించబోమని, నిందితులను కఠినంగా శిక్షిస్తామని అన్నారు. ఈ

2 లో

### రాజమహేంద్రవరానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

## ఎప్పుడంటే..

**మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తూర్పు గోదావరి: రాజమహేంద్రవరంలో పవన్ కల్యాణ్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా గోదావరి పుష్కరాల ఏర్పాట్లను పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రం రాజమహేంద్రవరానికి డిప్యూటీ సీఎం పవన్ చేరుకుని ఆ రాత్రి అక్కడే బస చేస్తారు. సోమవారం ఉదయం పుష్కర్ ఘాట్ నుంచి కోటి లింగాల ఘాట్ వరకు బోటులో ప్రయాణించి పుష్కరాల ఏర్పాట్లను పరిశీలిస్తారు. అనంతరం రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ



మేరకు ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ పర్యటన ఏర్పాట్లను మంత్రి కందుల దుర్గేశ్, కలెక్టర్ కీర్తి చేకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి

2 లో

### చిన్నారుల అదృశ్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం..

## కేంద్రానికి కీలక ఆదేశాలు!



**న్యూఢిల్లీ, మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న చిన్నారుల అదృశ్యం కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 47,000 మంది చిన్నారుల ఆచూకీ లభించకుండా పోయిందని, ప్రతి ఏటా ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతుండటంపై తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చింది. ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి, అంతర్రాష్ట్ర మానవ అక్రమ రవాణా

2 లో

### కాక్రోచ్ జనతా పార్టీ వెబ్‌సైట్ తొలగింపు..

## కేంద్రంపై అభిజీత్ దీప్కే మండిపాటు..




**మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న ఫేమస్ సోషల్ మీడియా పేజీ 'కాక్రోచ్ జనతా పార్టీ'కి మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఎక్స్ అకౌంట్ నిలిపివేత, ఇన్‌స్టాగ్రామ్ హ్యాకింగ్ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు పార్టీ అధికారిక వెబ్‌సైట్ కూడా పనిచేయడం ఆగిపోయింది. ఈ ఘటనపై స్పందించిన పార్టీ వ్యవస్థాపకుడు

2 లో

గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# జగన్ అండ్ కోకి సీఎం చంద్రబాబు వార్నింగ్

ప్రస్తావించారు. జగన్.. ముందు నీ ఇంట్లో సమస్యలు చూసుకోవాలని హితవు పలికారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. గొడ్డలి పార్టీ బుద్ధి మారట్లేదని ఆగ్రహించారు. ప్రజాస్వామ్యంలో గొడ్డలి పార్టీకి చోటు లేదని చెప్పుకొచ్చారు. సమాజానికి గొడ్డలి పార్టీ హానికరమని.. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్ అని పేర్కొన్నారు.

రూ.25లక్షల వరకూ ఉచిత వైద్యం..

ప్రస్తుతం ప్రజలకు విద్య, వైద్య ఖర్చులు భారంగా మారాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ ఆరోగ్య పథకం కింద రూ.25లక్షల వరకూ ఉచిత వైద్యం అందజేస్తున్నామని పేర్కొన్నారు. అధిక సంతానం అంశంలో తన వ్యాఖ్యలను కొందరు తప్పుబడుతున్నారని చెప్పుకొచ్చారు. పిల్లలే తల్లిదండ్రులకు అసలైన ఆస్తి.. అందుకే పిల్లలను కనాలని చెబుతున్నానని అన్నారు. తనకు ప్రజల గురించి తప్ప.. మరో ఆలోచన లేదని స్పష్టం చేశారు. ప్రకృతి బాగుంటేనే మనం బాగుంటాం.. ప్రకృతిని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. రాయలసీమలో ప్రతి జిల్లాకు సాగునీరు ఇచ్చామని వ్యాఖ్యానించారు. హంద్రీనీవా నీరును చిత్తూరు జిల్లా వరకు తీసుకెళ్లామని వెల్లడించారు. శ్రీశైలం నీటిని వెంకన్న సన్నిధి వరకు తీసుకెళ్తామని చెప్పుకొచ్చారు.

పరిశ్రమల హబ్‌గా రాయలసీమ..

పుట్టపర్తికి జెట్ విమానాల తయారీ పరిశ్రమను తీసుకొచ్చామని సీఎం వెల్లడించారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చిందని ప్రస్తావించారు. రాయలసీమ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతోందని చెప్పారు. రాయలసీమలో త్వరలోనే బంగారు గని ప్రారంభంకానుందని వివరించారు. దేశంలోనే అత్యధిక బంగారం ఉత్పత్తి కర్నూలులో జరగనుందని తెలిపారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా కూడా తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రాజమహేంద్రవరానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఎప్పుడంటే..

మాట్లాడు తూ.. గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింద న్నారు. ఇక్కడికి వచ్చే భక్తులకు పూర్తి భద్రత కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నా రు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా పటిష్ఠ బందోబస్తు చేస్తున్నా మన్నా రు. మరోవైపు కాలుష్యరహిత పుష్కరాలను నిర్వహి ంచేందుకు చర్యలు చేపట్టామన్నారు మంత్రి. ఈ ఏర్పాట్లను సోమవారం నాడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలిస్తారని.. అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహిస్తారని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

## 10 ఏళ్ల బాలిక హత్యా ఘటన.. స్పందించిన సీఎం విజయ్

ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..కోయంబత్తూరు జిల్లా సూలూరు ప్రాంతంలోని తన ఇంటి దగ్గర సరకులు కొనడానికి బాలిక బయటకు వెళ్లింది. అదే సమయంలో నిందితులు బాలికను అపహరించి, ఆ తర్వాత హత్య చేశారని పోలీసులు తెలిపారు. నిందితులను కార్తీక్, మోహన్ రాజ్‌గా గుర్తించారు. ఈ ఘటన అనంతరం, బాలిక తల్లిదండ్రులు, బంధువులు న్యాయం కోరుతూ సూలూరు పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు. ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ స్పందిస్తూ.. 'కోయంబత్తూరులో 10 ఏళ్ల బాలిక హత్యా ఘటన తీవ్ర దుఃఖాన్ని, దిగ్భ్రాంతిని కలిగించింది. ఇలాంటి అమానుషమైన, క్షమించరాని నేరపూరిత చర్యలను మన సమాజంలో ఎన్నటికీ సహించలేం. నిందితులను కఠినంగా శిక్షిస్తాం' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ముఖ్యమంత్రి నుంచి హామీ లభించే వరకు మార్చురీ నుంచి మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు బాధితురాలి కుటుంబం నిరాకరించిన నేపథ్యంలో సీఎం విజయ్ పై విధంగా స్పందించారు. ఈ కేసు దర్యాప్తును సమీక్షించేందుకు తమిళనాడు పోలీస్ డైరెక్టర్ జనరల్ సందీప్ రాయ్ రాథోర్ కోయంబత్తూరుకు హుటాహుటిన చేరుకున్నారు. శాంతిభద్రతల పరిస్థితిపై టీవీకే ప్రభుత్వాన్ని డీఎంకే నేతలు విమర్శించడంతో ఈ కేసు రాజకీయ మలుపు తిరిగింది. ఈ నేపథ్యంలో టీవీకే నాయకులు ఆసుపత్రిలో ఉన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి ఎం.ఎస్. సంపత్ ఈఎస్ఐ ఆసుపత్రిని సందర్శించి బాధితురాలి కుటుంబాన్ని కలిశారు. అనంతరం సంపత్ మాట్లాడుతూ, తాను ఈ కేసుపై ముఖ్యమంత్రితో మాట్లాడానని, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. నిందితులకు అత్యంత కఠిన శిక్ష విధిస్తామని ఆయన అన్నారు.

## ముస్లింలపై వివక్షాత్మక వ్యాఖ్యలు చేయడం అమానుషం

### దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలానీ



**చీరాల మే 23 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 28వ తేదీన బక్రీద్ పండుగ జరుపుకోనున్న నేపథ్యంలో ముస్లింలు బహిరంగ ప్రదేశాల్లో నమాజ్ చేయరాదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పశ్చిమ బెంగాల్‌లో కూడా ఇలాంటి ప్రకటనలు రావడం బాధాకరమన్నారు.భారతదేశం కోసం లక్షలాది మంది ముస్లింలు ప్రాణత్యాగం చేశారని గుర్తు చేసిన ఆయన, మత సామరస్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉ ందన్నారు. అదే సమయంలో బక్రీద్ సందర్భంగా ముస్లింలు గోవులను వధ చేయకుండా ఇతర పశువులను మాత్రమే వినియోగించాలని పిలుపునిచ్చారు.

## నన్ను తెలివితక్కువవాడని పిలవకండి: ట్రంప్

తక్కువ వాడని అంటే విపరీతంగా బాధపడతానని చెప్పుకొచ్చారుమీరు కలిసిన వారిలోకెల్లా నేనే అత్యంత తెలివైన వ్యక్తిని' అని ట్రంప్ ర్యాలీలో పాల్గొన్న జనసమూహంతో అన్నారు. ఆ తర్వాత, 'మరి మీకు తెలివైన వ్యక్తి అధ్యక్షుడిగా ఉ ండాలని లేదా' అని ప్రశ్నించారు. వాస్తవానికి ఆ ర్యాలీ ద్రవ్యోల్బణం, అందుబాటు ధరల గురించి ఉద్దేశించింది. అయితే ట్రంప్ మాత్రం తన మానసిక ఆరోగ్యం గురించే ఎక్కువగా మాట్లాడారు. తన తెలివి గురించి పరీక్షించుకునేందుకు ఓ వైద్యుడిని కలిసి టెస్ట్ కూడా చేయించుకున్నానని చెప్పారు

డాక్టర్ తనకు ఒక మేధోపరమైన పరీక్ష నిర్వహించారని, అందులో తాను అత్యధిక మార్కులు సంపాదించుకున్నానని ట్రంప్ తెలిపారు. తాను ఉత్తీర్ణత సాధించానని ట్రంప్ చెప్పుకుంటున్న 'మాంట్రియల్ కాగ్నిటివ్ అసెస్‌మెంట్' అనేది, మతిమరుపు వ్యాధిని (డిమెన్షియాను) గుర్తించడానికి చేసే ఒక పరీక్ష. వైద్యులు నిర్వహించిన ఆ పరీక్షలో తాను మూడుసార్లు ఉత్తీర్ణుడనయ్యానని ట్రంప్ చెప్పారు.

## చిన్నారుల అదృశ్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం.. కేంద్రానికి కీలక ఆదేశాలు!

(హ్యూమన్ ట్రాఫికింగ్) ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది.

జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. చిన్నారుల అదృశ్యం కేసులను కేవలం 'మిస్సింగ్' కేసులుగా కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాల కిడ్నాప్ కోణంలోనే దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. పోలీసుల వద్ద ఉన్న క్రిమినల్ ట్రాకింగ్ డేటాబేస్, చైల్డ్ వెల్ఫేర్ అథారిటీల వద్ద ఉన్న 'విశాల్ వాసిల్య' డేటాబేస్ మధ్య సమన్వయం లేకపోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఐదు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలోని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న చిన్నారుల డేటాబేస్‌లన్నింటినీ అనుసంధానం చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖను కోర్టు ఆదేశించింది. దీనివల్ల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు , జిల్లా బాలల రక్షణ విభాగాలు చైల్డ్ కేర్ హోమ్‌ల మధ్య సమాచారం రియల్ టైమ్‌లో షేర్ అవుతుంది.

'యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్' పునరుద్ధరణ

చాలా జిల్లాల్లో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోని అన్ని లను తగిన అధికారాలు, మౌలిక సదుపాయాలతో 4 వారాల్లోగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

కిడ్నాపింగ్ కిందే కేసు నమోదు

ఏదైనా చైల్డ్ మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే.. అధికారులు ప్రాథమికంగా దానిని కిడ్నాప్ లేదా అపహరణగా భావించి దర్యాప్తు ప్రారంభించాలి. దీనివల్ల ప్రొసీజర్ ఆలస్యం కాకుండా దర్యాప్తులో సీరియస్‌నెస్ వస్తుందని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆ కేసులో హ్యూమన్ ట్రాఫికింగ్ అనుమానాలు ఉంటే.. నిబంధనల ప్రకారం 4 నెలలు వేచి చూడకుండా వెంటనే కేసును విభాగానికి బదిలీ చేయాలని స్పష్టం చేసింది.

24 గంటల్లోగా కుటుంబానికి అప్పగింత

రక్షించిన లేదా రికవరీ చేసిన చిన్నారులను సాధారణంగా 24 గంటల్లోగా వారి కుటుంబాలకు అప్పగించాలి. ఒకవేళ ఆ నిర్దిష్ట చైల్డ్ ట్రాఫికింగ్ లేదా దోపిడీ వెనుక కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లు అనుమానం వస్తే తప్ప, మిగిలిన సమయాల్లో తక్షణమే తల్లిదండ్రుల వద్దకు చేర్చాలి. కుటుంబ సభ్యులపై అనుమానం ఉంటే ఆ బాధ్యతను చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు చూసుకోవాలి.

గుర్తింపు నిర్ధారణ, పర్యవేక్షణరక్షించిన ప్రతి బిడ్డకు ఒకే గుర్తింపు ఉండేలా చూసుకోవడం, భవిష్యత్తులో వారి ఆచూకీని సులభంగా పర్యవేక్షించడం కోసం అవసరమైన అధికారిక రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లను కోర్టు ఆదేశించింది. తద్వారా ఐడెంటిటీ డూప్లికేషన్‌ను నిరోధించవచ్చని పేర్కొంది.

కేసు నేపథ్యం ఏమిటి?

2011 సెప్టెంబరులో చెన్నైలోని విరుగంబాక్కం పరిధిలో 'కవిత' అనే చిన్నారి అదృశ్యమైంది. స్థానిక పోలీసులు, సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేసినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు ఈ కేసును (ఆచూకీ లభించనిది) గా పేర్కొంటూ క్లోజర్ రిపోర్ట్ ఇచ్చారు. దీనిపై తండ్రి జి. గణేష్ దాఖలు చేసిన పిటిషన్‌ను 2025 మార్చిలో మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. చిన్నారి 2011 లో మిస్ అయింది కావున, 2013 లో వచ్చిన హోం శాఖ యాంటీ-ట్రాఫికింగ్ గైడ్‌లైన్స్ దీనికి వర్తించవని హైకోర్టు పేర్కొంది.ఈ తీర్పును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. 'చిన్నారి ఆచూకీ లభించనంత కాలం, చైల్డ్ ప్రొటెక్షన్ గైడ్‌లైన్స్, యాంటీ-ట్రాఫికింగ్ ప్రొటోకాల్స్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉ ంటుంది' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించి, దేశవ్యాప్తంగా ఉన్న మిస్సింగ్ చిన్నారుల సమస్యపై ఈ సమగ్ర ఆదేశాలు జారీ చేసింది.ఇక, ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు, 2026 కు వాయిదా వేసింది. ఆ సమయంలోగా అన్ని రాష్ట్రాలు, అధికారులు దీనిపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

## కాక్రోచ్ జనతా పార్టీ వెబ్‌సైట్ తొలగింపు.. కేంద్రంపై అభిజీత్ దీప్కే మండిపాటు..

అభిజీత్ దీప్కే, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు 'ప్రభుత్వం కాక్రోచ్‌లకు ఎందుకు భయపడుతోంది? ఇది నియంతృత్వ ధోరణి' అంటూ సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు. అలాగే 'కాక్రోచ్‌లు ఎప్పుడూ చావవు' అంటూ కొత్త ప్లాట్‌ఫామ్‌పై పని చేస్తున్నామని తెలిపారు. తమను అణచివేసే కుట్ర జరుగుతోందని అభిజిత్ దిప్కే ఆరోపణలు చేశారు. 'కాక్రోచ్ జనతా పార్టీ' ఒక సోషల్ మీడియా ఉ ద్యమంగా ప్రారంభమైంది. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, పరీక్షల లీకులు, యువత సమస్యలపై సెటైరికల్ పోస్టులతో ఈ ఉద్యమం తక్కువ సమయంలోనే భారీ ఫాలోయింగ్ సంపాదించింది

ఇన్‌స్టాగ్రామ్‌లో కోట్లాది మంది ఫాలోవర్లు రావడంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది . ఇటీవల పార్టీ ఎక్స్ అకౌంట్‌ను ఇండియాలో నిలిపివేయడం, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్ అయిందని ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. ఈ పరిణామాలపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వస్తున్నాయి. కొందరు దీన్ని భావ ప్రకటన స్వేచ్ఛపై దాడిగా విమర్శిస్తుండగా, మరికొందరు ఇది కేవలం వైరల్ రాజకీయ వ్యంగ్య ప్రచారమేనని అభిప్రాయపడుతున్నారు.



క్రోసూర్ న్యూస్ క్రోసూరు కి చెందిన షేక్ సుభాని ఆంధ్రప్రభ దినపత్రికలో విలేకరిగా పనిచేస్తూ అనోరోగ్యముతో మరణించగా వారి పార్థివ దేహమునకు నివాళులర్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. సుభాని మృతి విషయమును పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు కు తెలపగా ఆయన సుభాని కుమారునితో సెల్ ఫోన్ లో మాట్లాడి ధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటదని భరోసా ఇచ్చినారు. సుభాని పార్థివ దేహాన్ని సందర్శించిన వారు గార్లపాటి దాసు. వేలది అప్పారావు. షేక్ గఫూర్. తిప్పి రెడ్డి అప్పిరెడ్డి. అను మూల కోటిరెడ్డి. పాశం శ్రీనివాసరెడ్డి. కాల్వపల్లి శ్రీనివాసరెడ్డి. తెల్ల మేకల అంజి. షేక్ అబ్దుల్ ఖాదర్. షేక్ నాగూరు. కోటేశ్వరరావు మల్ల వెంకటేశ్వర్లు పందిటి వీరయ్య మొదలగువారు.

## నాగజ్యోతి దుర్గా గంగా భవాని మాత 13వ వార్షికోత్సవ మహోత్సవం.





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం శ్యామరాజుపురం గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ నాగజ్యోతి దుర్గా గంగా భవాని మాత 13వ వార్షికోత్సవ మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో,వైభవంగా నిర్వహించిన యాగంటి ముందుగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చన,అభిషేకం చేశారు. గ్రామస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ యాగంటి మల్లికార్జున రావు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వందలాది మంది భక్తులకు,పేదలకు స్వయంగా వడ్డించి అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూ శ్యామరాజపురంలో స్వయంభూగా వెలసిన నాగజ్యోతి దుర్గా గంగా భవాని మాత ఆశీస్సులు మన అందరిపై ఎల్లప్పుడూ ఉండాలి.అమ్మవారి కృపతో మన మాచర్ల నియోజకవర్గం,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి. పేదవాడి ఆకలి తీర్చడం అన్నదానం కంటే గొప్ప సేవ లేదు.ఎన్టీఆర్ చూపిన బాటలో,మన వంతు సేవగా ప్రతి ఏటా ఇక్కడ అన్నదానం నిర్వహిస్తున్నాము అని అమ్మవారి దయతో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది"అని యాగంటి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో దుర్గి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారయ్య,బూత్ ఇంచార్జి బుజ్జి,గ్రామ టీడీపీ అధ్యక్షులు డాన్ శీను,గ్రామ మాజీ సర్పంచ్ తాటి రామారావు,కండె నాగేశ్వరరావు,డీలర్ నాగేశ్వరరావు,సీతయ్య, హనుమంతరావు, మరియు గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు,భక్తులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

# పలు రైళ్లు రద్దు...



**క్రైమ్ కౌంటర్ న్యూస్** గుంటూరు... రైల్వేలో మరమ్మత్తు పనుల నేపథ్యంలో మే 23, 24, 30, 31 తేదీల్లో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ వారు తెలిపారు. విజయవాడ-గుంటూరు (57201), గుంటూరు-మాచర్ల (57203), మాచర్ల-గుంటూరు (57204), గుంటూరు-విజయవాడ (57202) రైళ్లతో పాటు విజయవాడ-గుంటూరు, గుంటూరు-రేపల్లె, రేపల్లె-గుంటూరు, మార్కాపూర్ రోడ్డు-తెనాలి ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు.....

# ఆంధ్రప్రభ సుభానికి నివాళు లర్పించిన కోటేశ్వరరావు





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : కోసూరు మండల ఆంధ్రప్రభ తెలుగు దినపత్రిక సీనియర్ పాత్రికేయులు ఆంధ్రప్రభ సుభాని మరణించగా శనివారం కోసూరు గ్రామంలో వారి ఇంటికి వెల్లి ఆయన భౌతికయానికి నివాళు లర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పెద్దకూరపాడు నియోజకవర్గ క్రైంకౌంటర్ పత్రికా ఇన్చార్జ్ బొంత కోటేశ్వరరావు ఎస్సీ నాయకులు గార్లపాటి దాసు తదితరులు

## చీరాల మున్సిపాలిటీలో వార్డుల విభజనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆందోళన



చీరాల మే 23 (క్రైమ్ కౌంటర్) చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు, చీరాల మున్సిపాలిటీలోని 33 వార్డులను అశాస్త్రీయంగా 44 వార్డులుగా విభజించారని ఆరోపిస్తూ పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. "విభజించు -- పాలించు" విధానంలో వార్డులను విభజించారని, వెంటనే పునఃపరిశీలించి శాస్త్రీయ పద్ధతిలో వార్డుల పునర్విభజన చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షుడు యాతం మేరి బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు మరియు మాజీ కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా మున్సిపల్ విభాగ అధ్యక్షుడు మరియు మాజీ కౌన్సిలర్ బత్తుల అనిల్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షుడు కోడూరి ప్రసాద్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకర్, కంప అరుణ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వాసిమల్ల వాసు, గోలి గిరి, చెల్లి బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నవ అహోబిల లక్ష్మి నరసింహా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు.!!



గుత్తి, రూలర్ మే 23 ( క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్) మండలంలోని కొత్తపేట వద్ద వెలసిన నవ అహోబిల లక్ష్మి నరసింహ స్వామికి శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు పేద పండితుల మంత్రోచ్ఛారణ ల వద్ద నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, అర్చనలు, నిర్వహించి, రకరకాల పూలతో అలంకరించారు. సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున దర్శనానికి తరలివచ్చారు. కార్యక్రమం నిర్వహించడంపెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్సై ఆంజనేయులు హెచ్చరిక





పెద్దవడుగూరు మే 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ మండలంలోని చిత్రచేడు, మొలకతాల్ల గ్రామాలలో శనివారం ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా పర్యటించి గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ.. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, కక్షలు–కార్పణ్యాలతో గొడవలకు దిగేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయాలు, అక్రమ మద్యం, మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఎలాంటి సమాచారమున్నా వెంటనే పోలీసులకు చేరవేయాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'స్త్రీ శక్తి' యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకుని, సద్వినియోగం చేసుకోవాలని ఆయన అవగాహన కల్పించారు. గ్రామాల్లోకి వచ్చే అపరిచిత, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే, ప్రస్తుత రోజుల్లో పెరిగిపోతున్న సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోవద్దని ఎస్సై ఆంజనేయులు ఈ సభల ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు...

## నేడు ఐ.వి.ఎఫ్ బాపట్ల జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోగుపత్తి బాలకృష్ణ

చీరాల మే 23 (క్రైమ్ కౌంటర్ ): ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐ.వి.ఎఫ్) బాపట్ల జిల్లా నూతన కార్యవర్గం (2026–2028) ప్రమాణ స్వీకార కార్యక్రమం మే 24వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు చీరాలలోని కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణమండపంలో వైభవంగా నిర్వహించనున్నట్లు ఐ.వి.ఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు దోగుపర్తి బాలకృష్ణ, అడిషనల్ జనరల్ సెక్రటరీ తమ్మన పవన్ కుమార్ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి జి భరత్ హాజరుకానుండగా, విశిష్ట అతిథులుగా చీరాల ఎమ్మెల్యే యం.యం. కొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొంటారు. ప్రత్యేక అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ దూండీ రాకేష్, ఐ.వి.ఎఫ్ నేషనల్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస గుప్తా, ఆంధ్రప్రదేశ్ ఐ.వి.ఎఫ్ అధ్యక్షులు డాక్టర్ కోనా శ్రీనివాసరావు హాజరవుతారు. అలాగే మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పోతులా సురేష్, ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు తదితర ప్రముఖులు గౌరవ అతిథులుగా పాల్గొననున్నారు.

ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న చీరాల ఎమ్మెల్యే యం.యం. కొండయ్యకు ఈ సందర్భంగా "ఆర్యవైశ్య ఆత్మ బంధువు" బిరుదు ప్రదానం చేసి ఘనంగా సన్మానించనున్నారు. అదేవిధంగా ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 580కి పైగా మార్కులు సాధించిన బాపట్ల జిల్లా పరిధిలోని ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నారు.

నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకారం సందర్భంగా పలు సామాజిక, సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు విందు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.







ఐ.వి.ఎఫ్ రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, ప్రోగ్రామ్ కన్వీనర్ మామిడిపాక హరిప్రసాదరావు సూచనల మేరకు ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని జిల్లా కమిటీ పేర్కొంది. చీరాల, బాపట్ల జిల్లా పరిధిలోని ఆర్యవైశ్య ప్రముఖులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యవర్గం కోరింది.

## రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి.



క్రైమ్ కౌంటర్ : రొంపిచర్ల(ప్రతినిధి : జి.ఎం.కె.గాంధీ)– రొంపిచర్ల మండలం తురుమెళ్ళ గ్రామంలో జరిగిన గడ్డివాము దహనం ఘటన రాజకీయంగా కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన పాలెపోగు జయరావు,జయమ్మ దంపతులకు చెందిన పది ఎకరాల వరిగడ్డి వామును కావాలనే తగలబెట్టారని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో సుమారు లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబం వాపోయింది.

పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైతు కుటుంబాల జీవనాధారమైన పశువుల మేతను ధ్వంసం చేయడం దారుణమని అన్నారు. రాజకీయ కక్షసాధింపుతో ఇటువంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే విషయమని విమర్శించారు. ఈ ఘటనలో తెలుగుదేశం పార్టీ నాయకుడు దావులూరి మరియబాబు ప్రమేయం ఉందని ఆరోపిస్తూ గ్రామస్తుల సమక్షంలోనే గడ్డివాము తగలబడుతున్న సమయంలో అక్కడే నిలబడి ఉన్నాడని తెలిపారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన మహిళను కూడా తీవ్రంగా బెదిరించాడని దీంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు,పశుపోషకులు ఎంతో కష్టపడి సేకరించుకునే వరిగడ్డి పశువుల పోషణకు ప్రధాన ఆధారం అని అలాంటి మేతను తగలబెట్టడం రైతు కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీయడమేనని అన్నారు. ఇప్పటికే వేసవి తీవ్రతతో రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ ఘటన మరింత ఆవేదన కలిగించిందన్నారు.

పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా వెంటనే కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని,జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని కోరారు.

ఈ సందర్భంగా బాధితులను పరామర్శించిన డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి వారికి ఆర్థిక సహాయం అందజేసి ధైర్యం చెప్పారు. "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సాధారణ ప్రజలపై దాడులు జరిగితే మేము చూస్తూ ఊరుకోము ప్రజల పక్షాన చివరి వరకు పోరాడతాం" అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండల నాయకులు, తురుమెళ్ళ గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళా నాయకులు,యువజన విభాగ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత కార్యక్రమాలు

మే 23 క్రైమ్ కౌంటర్ న్యూస్):ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. శుక్ర వారం బొబ్బిలి మునిసిపాలిటీ ఆధ్వ ర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రతే లక్ష్యం నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ క్లీన్‌స్వీప్ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పరిశుభ్రతే ధ్యే యంగా నాలుగువారాల కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మొదటి వారం ప్రజలు రోడ్లు ఎక్కువగా సంచ రించే ప్రాంతాల్లో పరిశుభ్రత, రెండో వారంలో కాలువలు శుభ్రపరిచే కార్యక్రమం, మూడో వారం ఇళ్లు, వ్యాపార సంస్థల్లో చెత్తను వేరుచేసే ప్రక్రియపై అవగాహన, నాల్గో వారం పబ్లిక్ టాయిలెట్ల పరిశుభ్రత కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో, స్పెషల్ ఆఫీసర్ రామ్మోహనరావు, మునిసిపల్ కమిషనర్ రామలక్ష్మి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు పాల్గొన్నారు. బాడంగిలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు స్వచ్ఛరథం కార్యక్రమాన్ని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో బాడంగి మండల టీడీపీ అధ్యక్షులు తెంటు రవిబాబు, వైస్ ఎంపీపీలు సింగిరెడ్డి భాస్కరరావు, పాలవలస గౌరు, ఎంపీటీసీ దేవరపల్లి శ్రీను, వీరసాగరం మాజీ సర్పంచ్ ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ కంది రమేష్ పాల్గొన్నారు. గ్రామాల్లో సంచరిస్తున్న స్వచ్ఛరథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పి.రవికుమార్ పిలుపునిచ్చారు. మం డలంలోని దిబ్బగుడ్డివలసలో శనివారం స్వచ్ఛరథాన్ని పరిశీలించారు.

## సూర్యలంక బీచ్‌కు దర్శించు పర్యాటకులకు అత్యవసర వైద్య సేవలు నిమిత్తం పీహెచ్‌సీ ఏర్పాటు : బాపట్ల కలెక్టర్





**ది 23 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ప్రతి రోజు సూర్యలంక బీచ్‌కు పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తున్నందున వారికి అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా పీహెచ్‌సీ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం సూర్యలంక బీచ్‌కు వచ్చే పర్యాటకులకు అవసరమైన సమయంలో ఉచిత వైద్య సేవలు అందించేందుకు తుఫాను రక్షిత భవనంలో ఏర్పాటు చేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో అవసరమైన వైద్య సిబ్బంది, ప్రాథమిక చికిత్స పరికరాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డి యం ఉ హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ వైద్య కేంద్రం ద్వారా పర్యాటకులతో పాటు స్థానిక ప్రజలకు కూడా మెరుగైన ఆరోగ్య సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వెంట మెప్మా పి డి మరియు ఇంచార్జి జిల్లా పర్యాటక శాఖ అధికారి ఆనంద సత్య పాల్, డి యం ఉ హెచ్ ఓ.డాక్టర్ ఎస్.విజయమ్మ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది తదితరులు హాజరైనారు.

## జూట్ బ్యాగుల పంపిణీ చేస్తూ బాపట్లను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్





**ది 23 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** సూర్యలంక సముద్ర తీరం ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా మారాలన్న లక్ష్యంతో అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన ప్లాస్టిక్ నిషేధ ప్రచారంలో భాగంగా బీచ్ వద్ద పర్యాటకులు, స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఉచితంగా జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి సామాజిక బాధ్యతగా ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ విక్రమ్ నారాయణ ఉచితంగా జూట్ బ్యాగులను సమకూర్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. సూర్యలంక బీచ్‌కు వచ్చే పర్యాటకులు ప్లాస్టిక్ వ్యర్థాలను విచ్చలవిడిగా వదిలివేయడం వల్ల తీర ప్రాంత పర్యావరణం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను హోటల్ నిర్వాహకులు, దుకాణదారులు, పర్యాటకులకు వివరించారు. ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా జనపనార (జూట్) సంచులను వినియోగించుకోవాలని సూచించారు. బాపట్ల జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా ఇన్‌ఛార్జ్ పర్యాటక శాఖ అధికారి సత్యపాల్ ఆనంద్, బీచ్ సూపర్‌వైజర్ జ్ఞానరాజు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదానికి గురైన యాత్రికుల రక్షణకు చర్యలు

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి: జి.ఎం.కె. గాంధీ)**ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన బస్సు ప్రమాదంలో చిక్కుకున్న పల్నాడు జిల్లా యాత్రికుల రక్షణ సహాయక చర్యలను జిల్లా అధికారులు వేగవంతం చేశారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమై యాత్రికుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించి ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు ఉత్తరప్రదేశ్ స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధితులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రమాదంలో గాయపడిన నలుగురు యాత్రికులకు లక్నోలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స అందిస్తున్నారు. వైద్యుల పర్యవేక్షణలో వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన యాత్రికులను సమీపంలోని ఆనంద్ ఆశ్రమానికి తరలించి వారికి భోజనం, తాగునీరు,విశ్రాంతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పల్నాడు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటల పాటు సిబ్బందిని అందుబాటులో ఉంచారు.యాత్రికుల కుటుంబ సభ్యులు తమ బంధువుల సమాచారం కోసం 9154959291 నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. అదేవిధంగా బాధిత కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయం అందించేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు.

ప్రమాదానికి గురైన బస్సును పరిశీలించిన స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.డ్రైవర్ అప్రమత్తత కోల్పోవడం లేదా రహదారి




పరిస్థితుల కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. యాత్రికులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురావడానికి ప్రత్యేక రవాణా ఏర్పాట్లపై కూడా అధికారులు చర్యలు చేపట్టారు.పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం సైతం సమీక్షిస్తోందని బాధితులకు అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తామని అధికారులు వెల్లడించారు.

## పరిశుభ్ర పల్నాడుకు కలెక్టర్ సంజనా సింహ పిలుపు.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి :జి.ఎం.కె. గాంధీ)**–పల్నాడు జిల్లా వ్యాప్తంగా పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహ తెలిపారు.చెత్త అధికంగా పేరుకుపోయిన ప్రాంతాలు,ప్రధాన రహదారులను రెడ్ జోన్,ఎల్లో జోన్లుగా గుర్తించి వారం రోజుల వ్యవధిలో పూర్తిస్థాయిలో శుభ్రపరిచే లక్ష్యంతో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మున్సిపల్ సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్మికులు, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో చెత్త తొలగింపు పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా బస్టాండ్లు,మార్కెట్ ప్రాంతాలు,కాలనీలు, కాలువలు,ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక శుభ్రత చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణ చర్యలు, బ్లీచింగ్ చల్లి శానిటేషన్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే డ్రైనేజీలు, మురుగు కాలువలను పూర్తిగా శుభ్రపరచి నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని సంజనా సింహ పేర్కొన్నారు.ఇంటి చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై బాధ్యతతో వ్యవహరిస్తేనే "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర" లక్ష్యాలు సాధ్యమవుతాయని అన్నారు.ఈ కార్యక్రమాన్ని అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ పనుల పురోగతిపై సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా ప్రత్యేక నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు,రద్దీ ప్రదేశాల్లో కూడా పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో స్వచ్ఛతపై చైతన్యం తీసుకువస్తున్నామని అన్నారు.పల్నాడు జిల్లాను పరిశుభ్రమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తోందని ప్రజల సహకారంతో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" విజయవంతమవుతుందని ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహ ఆశాభావం వ్యక్తం చేశారు.

## వరకట్న వేధింపులు నిరోధించడానికి పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి : కలెక్టర్ ఆదేశాలు

**ది 23 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** మహిళలపై గృహ హింస నిరోధానికి అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. గృహహింస నిరోధక చట్టం జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్చాలనే అంశంపై "బడి పిలుస్తోంది" అంటూ ఎస్ ఎఫ్ ఐ ఆర్ డి సంస్థ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. మహిళలు గృహ హింస నుంచి విముక్తి పొందాలంటే చైతన్యంతోనే సాధ్యమని కలెక్టర్ చెప్పారు. హింస నుంచి బయటకు రావాలంటే చట్టంతో స్వేచ్ఛ లభిస్తుందన్నారు. బాపట్ల జిల్లాలో మహిళలపై వేధింపులు, దాడులు, అరాచకాలు తగ్గుముఖం పట్టాయన్నారు. మహిళలపై జరిగిన వేధింపుల నేపథ్యంలో గత ఏడాది 485 కేసులు నమోదు కాగా, ఈ సంవత్సరం కేవలం 139 కేసులు నమోదు అయ్యాయన్నారు. గృహ హింస నిరోధక చట్టం కింద గడిచిన నాలుగేళ్లలో 668 కేసులు బాపట్ల జిల్లాలో నమోదయ్యాయన్నారు. 155 కేసులు కోర్టులో పరిష్కారం కాగా, ఐదు కేసులు పోలీస్ అధికారుల ద్వారా పరిష్కారం అయ్యాయన్నారు. అందులో 408 కేసులు కోర్టు పరిశీలనలో ఉన్నాయని, మిగిలిన 101 కేసులు విచారణలో ఉన్నట్లు వివరించారు. చట్టం కింద గత ఏడాది 194 కేసులు నమోదు కాగా, ఈ సంవత్సరం కేవలం 82 కేసులు మాత్రమే నమోదు అయ్యాయన్నారు. వరకట్న వేధింపులు నిరోధించడానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలను చైతన్య పరచడంతోనే వేధింపులను నివారించగలమన్నారు. మహిళలకు చట్టం అండగా నిలుస్తున్న విషయాలపై అవగాహన పెంచాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో చైతన్య కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. విద్యార్థి దశ నుంచి ఈ ప్రక్రియ సమర్థంగా నిర్వహించాలన్నారు. 181 కాల్ సెంటర్, సఖి కేంద్రం మహిళలకు అండగా నిలుస్తుందన్నారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లాలని,





మహిళలను చైతన్య పరచాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధామాధవి, డి.ఎస్.పి పి.జగదీష్ నాయక్, సఖి కేంద్రం ప్రతినిధులు ఉషారాణి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పుష్ప, బి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## వర్చువల్ మహానాడును విజయవంతం చేద్దాం

**మే 23 క్రైమ్ కౌంటర్ న్యూస్):**టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించే వర్చువల్ మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేయాలని టీడీపీ విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల జోనల్ కో–ఆర్డినేటర్, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ పిలుపునిచ్చారు. జోనల్ కో–ఆర్డినేటర్‌గా ఎన్నికైన తరువాత తొలిసారిగా శనివారం అనకాపల్లి టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. అంతకు ముందు పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ, స్థానిక నేతలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో టీడీపీ అధ్యక్షుడితో పాటు అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జులు, నాయకులకు



అందుబాటులో ఉంటానన్నారు. గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, కొప్పులవెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ కోట్ని బాలాజీ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, పార్టీ పెందుర్తి ఇన్‌చార్జి గండి బాబ్జీ, పార్టీ జిల్లా కార్యదర్శి లాలం కాశీనాయుడు, నాయకుడు దాడి రత్నాకర్, తదితరులు ఆయనను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.

## ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం! ఎమ్మెల్యే ఇంటూరి, సబ్ కలెక్టర్ హిమవంశీ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**స్వర్ణఆంధ్ర – స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, కందుకూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని పట్టణంలోని మాచవరం రోడ్డులో శనివారం నిర్వహించారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ కే. అనూష, అధికారులు కూటమి పార్టీల నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ సహా అందరూ చీపుర్లు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఎం ఎల్ ఏ నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ కేవలం అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పనిచేయటం వల్ల స్వచ్ఛత – శుభ్రత సాధ్యం కాదన్నారు. పట్టణ ప్రజలు పూర్తిగా సహకరిస్తేనే, మున్సిపాలిటీని పరిశుభ్రంగా తీర్చిదిద్దగలమని అన్నారు. అప్పుడే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర పథకం యొక్క ఆశయంనెరవేరుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, క్లస్టర్ ఇన్చార్జి వడ్డేళ్ల రవిచంద్ర, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, గుర్రం మల్లికార్జున, అత్తోట మధు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ బాషా, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పుట్టినరోజు సందర్భంగా బాపట్ల ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ



**ది 23 మే 2026 (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పుట్టినరోజు సందర్భంగా బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాపట్ల ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పండ్లు అందుకున్న రోగులు ఎమ్మెల్యే కి పుట్టిన రోజు పండుగ శుభా కాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పడమర దళిత వాడకు స్మశాన స్థలం ఏర్పాటు చేయండి!-ఎమ్మెల్యే జనార్దన్ కు వినతి

**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,మండలం లోని కరవది గ్రామ పడమర దళిత వాడ (మాదిగ** పల్లె )కు స్మశాన స్థలం ఏర్పాటు చేయాలని మాస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు జి. శివాజీ ఒంగోలు ఎన్టీఆర్ కళక్షేత్రంలో జరిగిన ప్రజా దర్బార్ లోఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావును శనివారం కలిసి వినతిపత్రంను అందజేశారు కరవది గ్రామం ఏర్పడిన నాడే మాదిగ పల్లె ఏర్పడిందని తాతలు నాటినుండి నేటివరకు పల్లెకు స్మశాన స్థలం లేక గుండ్లకమ్మ కు వెళ్లుదారిలో మట్టి రోడ్డుకు ఇరువైపులా శవాలను పూడ్చిపెట్టుకోవడం జరుగుతుందని శవాన్ని పూడ్చిపెట్టాలంటే సుమారు రెండుకిలోమీటర్ల దూరం శవాన్ని మోసుకొని వెళ్లాల్సివస్తుందని వర్షం వస్తే కనీసం నడవడానికి కూడా అవకాశం లేకుండా పోతుందని గ్రామంలో ప్రతి కులానికి స్మశాన వాటిక ఉండగా ఒక్క మాదిగపల్లెకు మాత్రమే లేకుండా పోయిందని వివరించారు.

ఎన్నికల ప్రచారంలో స్మశానానికి రోడ్డుచప్ట ఏర్పాటుతో పాటు పల్లె అభివృద్ధికి సైడుకాలువలు, సీసీ రోడ్డు వేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చినట్లే స్మశాన స్థలంను ఏర్పాటు చెయ్యాలని శివాజీ కోరారు. ఆదీనికై ఎమ్మెల్యే స్పందిస్తూ రెవిన్యూ వారికి లేఖ వ్రాస్తూ అక్కడే ఉన్న ఒంగోలు రూరల్ ఎం ఆర్ ఓ, వి. ఆర్. ఓ. సర్వేయర్ లను పిలిచి స్మశాన స్థలం విషయం పరిశీలించి స్థలం ఏర్పాటుకు తగిన చర్యలు



తీసుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆదేశించారు.

## మాలకొండపై పాటదారులకు ఎమ్మెల్యే ఇంటూరి హెచ్చరిక



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** ప్రముఖ పుణ్యక్షేత్రం, మాలకొండపై వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా, స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా భక్తుల క్యూలైన్లు, అన్నప్రసాదం తయారీ, వేసవిలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. అన్నప్రసాదం నాణ్యతపై భక్తులతో మాట్లాడారు. నగదు, వస్తు రూపంలో అందిస్తున్న విరాళాలను పరిశీలించారు. భక్తితో అందిస్తున్న కూరగాయలు, బియ్యం, ఇతర వస్తువులు వృథా కాకుండా వినియోగించాలని అధికారులకు సూచించారు. లగేజీ పాయింట్, చెప్పుల స్టాండ్ వద్ద డబుల్ రేట్లు వసూలు చేస్తున్నట్లు భక్తులు ఫిర్యాదు చేయగాపాటదారులనుహెచ్చరించారు. అధిక ధరలు వసూలు చేస్తే చర్యలను తీసుకుంటామనిహెచ్చరించారు. కొండపై పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నేతలు కాకుమాని హర్ష, కామినేని అశోక్ తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేర! సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బుల్లికృష్ణ






**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,**సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవా అధికార సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం జరిగిశీది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్న మండల లీగల్ సెల్ అధారిటీ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి కే.కే.వి.బుల్లికృష్ణ మాట్లాడుతూ మండల లీగల్ సెల్ అథారిటీ తరఫున న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించి బాల బాలికలను చైతన్యవంతం చేస్తున్నామని చెప్పారు . బాల్య వివాహముల నిషేధం చట్టం గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ చట్ట ప్రకారం బాలికలు కనీసం 18 సంవత్సరముల వయసు నిండిన తర్వాత మాత్రమే వివాహం తలపెట్టాలని కుటుంబములోని తల్లిదండ్రులు పెద్దలు అందరూ క బాలికలను చదివించిప్రోత్సహించవలసిన అవసరం ఉందనితెలిపారు. మైనర్ బాలికల వివాహాలు చట్టరీత్యా నేరం ఒకవేళ ఈ చట్టానికి భిన్నంగా వ్యవహరిస్తే బాధిత బాలికలు మండల్ లీగల్ సెల్ అథారిటీ ని, పోలీసులను,స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించవచ్చునితెలిపారు. భారత అత్యున్నత

న్యాయస్థానం ప్రకారం మైన ర్ బాలికలకు వివాహాలు చేయటం చట్ట విరుద్ధమని అన్నారు. బాల బాలికలు మేజర్లు అయ్యేవరకు వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించి చదివించాలనిప్రయోజకులగా తీర్చిదిద్దాల్సిన అవసరం తల్లిదండ్రులతో పాటు సమాజానికి బాధ్యత ఉందని అన్నారు. మండల న్యాయ సేవాధికారి సంఘం బాల్య వివాహాలను నిర్వహించకుండా ప్రజలను చైతన్యవంతం చేస్తామని తెలిపారు. ఈ చట్టం పైన అందరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలేటి శ్రీధర్ నాయుడు,ఐ.సి.డి.ఎస్ ఆఫీసర్ సిడిపిఓ కె. ఉషారాణి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బెజవాడ కృష్ణయ్య న్యాయవాదులు టి తిరుమలరావు, ఎస్. పవన్ కుమార్, షేక్ సంసుద్దీన్, ఏవి సుబ్బారావు, షేక్ జమీర్, పరిటాల బ్రహ్మయ్య, మహిళా న్యాయవాదులు పి.పణి కుమారి, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేయాలి



**మే 23 క్రైమ్ కౌంటర్ న్యూస్):**టీడీపీ ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. శనివారం సాలూరులోని కార్యాలయంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, పార్టీశ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహా నాడు పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి కోరారు. శనివారం సాలూరులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. బైక్ నడిపి మంత్రి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పొదుపు చర్యల్లో భాగంగా కారు విని యోగాన్ని తగ్గించాలని సూచించారు. ఇంధన పొదుపుపై ప్రత్యేక దృష్టి సారించారు. చెత్తను నిర్ధిష్ట ప్రదేశాల్లో వేయాలని, ప్రజలకు సూచించా రు. స్వచ్ఛమైన పట్టణాల నిర్మాణమే లక్ష్యమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, కాళ్ల శ్రీనివాసరావు, మునిసిపల్ కమిషనర్ రత్నకుమార్‌తోపాటు అధికారులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటే లక్ష్యాన్ని సాధించాలి

**మే 23 క్రైమ్ కౌంటర్ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన మొక్కల నాటే లక్ష్యాన్ని సాధించడానికి ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను అదేశించారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో శనివారం వన మహోత్సవంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టబోయే పర్యావరణ వారం గురిం చి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జూన్ 1వ తేదీ నుంచి ప్లాంటేషన్ చేయడానికి సిద్ధంగా ఉండాలని, స్థలాల గుర్తింపు చేసి ఉంచాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలని, మియావాకి ప్లాంటేషన్‌పై దృష్టి సారించాలని ఆదేశించారు. స్థలాల గుర్తించి అన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. గతంలో నాటిన మొక్కలు ఎండిపోయిన, పెరగకపోయిన వాటి స్థానంలో ఇప్పుడు వన మహో త్సవంలో భాగంగా మళ్లీ మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల లక్ష్యాలు వివరించారు. గ్రామీణ అభివృద్ధి శాఖకు 5లక్షల 70వేలు, సిరిసిల్ల మున్సిపాలిటీకి లక్షా, అటవీ శాఖకు 75వేలు, వేములవాడ మున్సిపాలిటీకి 50వేలు, వ్యవసాయ శాఖకు 25వేలు, ఎక్సైజ్ శాఖకు 20 వేలు, ఉద్యానవన, నీటి పారుదల 15వేల చొప్పున, విద్యా శాఖకు 10వేలు, పోలీస్ శాఖ, ఆర్అండ్‌బీ శాఖకు 4 వేల చొప్పున, వైద్య ఆరోగ్య శాఖకు 2వేలు, పరిశ్రమల శాఖకు వేయ్యి, మైనింగ్ శాఖకు 200 కలిపి మొత్తం 8లక్షల 91వేల 200గా లక్ష్యాన్ని నిర్ణయించామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మార్కాపురం డీఎస్పీ పర్యవేక్షణలో, మార్కాపురం సీఐ , ఆధ్వర్యంలో మార్కాపురం టౌన్ ఎస్సై మరియు రూరల్ ఎస్సై సమక్షంలో ఈ రోజు మార్కాపురం పట్టణంలోని అన్ని లాడ్జీలలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించబడినవి. ఇటీవల "చడ్డి గ్యాంగ్" సంచరిస్తున్నదనే సమాచారంతో పట్టణ శివార్లలో గుడారాలు వేసుకుని సంచరిస్తున్న అనుమానితులను ప్రశ్నించడం జరిగింది. వారి వివరాలను సేకరించి, అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు పలు జాగ్రత్తలు సూచించారు.

ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు:

రాత్రి సమయాల్లో ఇళ్ల తలుపులు, కిటికీలు బిగించి పెట్టుకోవాలి.

అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.

అపరిచితులను ఇంట్లోకి అనుమతించకూడదు.

నగదు, బంగారు ఆభరణాలు భద్రంగా ఉంచుకోవాలి.

కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.

రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండి, పొరుగువారితో సమన్వయం కలిగి ఉండాలి.

ఒంటరిగా ఉన్న వృద్ధులు, మహిళల ఇళ్లపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

ఎలాంటి అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం అందించాలి.

ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.....

# సమగ్ర ఓటర్ల జాబితా సవరణ



క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, సమగ్రఓట్లు జాబితా సవరణ జరుగుతుందని సబ్ కలెక్టర్ హిమవంశీ అన్నారు. 15.06.2026 నుండి 14.07.2026 వరకు జరుగుతుందన్నారు.చేసిన పెర్మనెంట్ మైగ్రేషన్, మరణించిన ఓటర్లు, కొరకు, డూప్లికేట్ ఓటర్లను తొలిగించి కచ్చితమైన ఓటర్ల జాబితా తయారు చేయుట కొరకు బి ఎల్ ఓ లు ఇంటిశీటికి సర్వే చేస్తారనీ చెప్పారు.సదరు విషయమై ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన సూచనల గురించి గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీలకు సమావేశము నిర్వహించి త్వరలో జరగబోయే సర్వే కొరకు అందరూ సహకరించ వలసిందిగా కోరారు.

# వృద్ధులను మోసం చేసే ముఠా అరెస్ట్




క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పామూరు బస్టాండ్ వద్ద ఒంటరిగా ప్రయాణించే వృద్ధులను టార్గెట్ చేసుకొని వారికి మాయ మాటలు చెప్పి వాళ్లు వెళ్లవలసిన ఊరికే నేరస్తులు కవెళుతున్నామని నమ్మించి వృద్ధులను కారులో ఎక్కించుకొని వారిని కత్తితో బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి వారి వద్ద ఉన్న బంగారం,డబ్బులు లాక్కొని వారిని ఏకాంత ప్రదేశంలో దింపేసి వెళ్లిపోయే ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుండి రెండు సవర్ల బంగారు ఉంగరాలను రికవరీ చేసినట్లుగా నేరానికి ఉపయోగించిన కారునుకత్తిని సీజ్ చేసినట్లుగా కందుకూరు పట్టణ ఎస్సై పులి శివ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా గాని గుర్తుతెలియని వ్యక్తులు తమ కారులో వదిలిపెడతామని మాయ మాటలు చెపితే వారిని నమ్మవద్దని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు .ఏమైనా అనుమానాస్పదంగా అనిపిస్తే పోలీస్ లకుసమాచారం ఇవ్వాలని కోరారు.

# స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర లక్ష్యం దిశగా అడుగులు



మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర లక్ష్యం దశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ కావడంతో గ్రామైక్య సంఘాల ద్వారా మహిళా సంఘాలకు చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించేందుకు జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2018 వరకు చెత్త నుంచి సంపద కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించింది. అప్పట్లో వ్యర్థాల నుంచి ఆదాయాన్ని సమకూర్చుకొని అనేక గ్రామ పంచాయతీలు ఆర్థిక పరిపుష్టిని సాధించాయి. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక చెత్త నుంచి సంపద కేంద్రాలను నిర్వీర్యం చేసింది. కేంద్రాల నిర్వహణకు నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో క్రమంగా కేంద్రాలన్నీ మూత పడ్డాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత చెత్త నుంచి సంపద కేంద్రాలకు మళ్లీ పునరుజ్జీవం పోయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో 646 గ్రామ పంచాయతీలు ఉండగా, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు 523 వరకు ఉన్నాయి. ఆయా కేంద్రాలలో 1,853 మంది క్లాప్‌మిత్రలు పని చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి ఆధ్వర్యంలో వృథాగా మారిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను గాడిలో పెట్టే ప్రయత్నం చేసినా నేటికీ చాలా వరకు వినియోగానికి దూరంగానే ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లేమి, ప్రజల్లో కొరవడిన చైతన్యం కారణంగా చాలా వరకు కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. వీటిని వినియోగంలోకి తెచ్చి ఆదాయ మార్గాలను పెంపొందించే బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించనున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల ఉమ్మడి ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా చెత్త నుంచి సంపద కేంద్రాలను వినియోగంలోకి తేనున్నారు.

మహిళా సంఘాలతో చర్చలు

జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామైక్య సంఘాల సభ్యులతో ఒప్పందాలు కుదుర్చుకొనేందుకు వారితో చర్చించనున్నారు. జిల్లాలో మొత్తం 1,277 గ్రామ సమాఖ్యలు ఉండగా, 39,781 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఆయా సంఘాల్లో 4,15,957 మంది సభ్యులున్నారు. ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకొనే మహిళలు స్వచ్ఛ సారథులుగా వ్యవహరిస్తే, ఆ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయనే ఉద్దేశంతో కేంద్రాల పర్యవేక్షణతో పాటు నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టేందుకు ముందుకొచ్చే మహిళా సంఘాల సభ్యులకు కేంద్రాల నిర్వహణపై శిక్షణ ఇస్తారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ, సంపద తయారీ కేంద్రాలలో తడి, పొడి చెత్త విభజన, వర్మీ కంపోస్టు తయారీ విధానాలను పర్యవేక్షించేలా శిక్షణ ఇవ్వనున్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయాన్ని మహిళా సంఘాలకు చేరేలా ప్రణాళిక అమలు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈ విషయంపై డీఆర్‌డీఏ పీడీ శచీదేవిని వివరణ కోరగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ కోసం మహిళా సంఘాలు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తాయన్నారు. ఇప్పటికే నడుస్తున్న కేంద్రాలతో పాటు వృథాగా ఉన్న కేంద్రాలను పంచాయతీ అధికారుల సమన్వయంతో కలిసి నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు.

# ఈదురుగాలుల ప్రభావంతో తీవ్ర నష్టం



మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):ఈదురుగాలుల ప్రభావంతో జిల్లావాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో శుక్రవారం రాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకూ విద్యుత్ సరఫరా లేక ఉక్కపోతతో అల్లాడిపోయారు. మరోవైపు అరటి, బొప్పాయి, మామిడి తదితర వాణిజ్య పంటలకు తీవ్రనష్టం వాటిల్లడంతో తమకు గుండెకోత తప్పలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం

పొందూరు మండలంలో శుక్రవారం రాత్రి ఈదురుగాలుల ప్రభావంతో 80 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వాటిలో 30 స్తంభాలు పూర్తిగా విరిగిపోయాయి. పెనుబర్తి, కేశవదాసుపురం గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకు పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మోటార్లు పనిచేయక తాగునీటి కోసం బోరుబావుల వద్ద గంటల తరబడి నిరీక్షించారు. ఎచ్చెర్ల మండలంలో సుమారు 24 గంటల పాటు సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సాధారణంగా వర్షం కురిస్తే రెండు, మూడు గంటల్లో విద్యుత్ సరఫరా వచ్చే అవకాశం ఉంటుంది. అయితే రాత్రి వరకు సరఫరా రాలేదు. చాలా చోట్ల శనివారం సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మోటార్లు పనిచేయక నీటి కోసం అవస్థలు పడ్డారు. ఇన్వెర్టర్ల చార్జింగ్ కూడా నాలుగైదు గంటల్లో ఆగిపోవడంతో ఉక్కపోతతో అల్లాడిపోయారు. ఇంటర్నెట్ పనిచేయక, సెల్‌ఫోన్ చార్జింగ్ కూడా లేక పాట్లు పడ్డారు. అలాగే రణస్థలం మండలంలో కూడా విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. 25 విద్యుత్ స్తంభాలు, 2 ట్రాన్స్‌ఫార్మర్లు పాడైనట్లు ఏపీ తిరుపతిరావు తెలిపారు.

నేలకొరిగిన పంటలు

ఈదురుగాలుల కారణంగా అరటి, బొప్పాయి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పొందూరు మండలం బాణాం, తండ్యాం, దళ్లిపేట తదితర గ్రామాల్లో పదుల ఎకరాల్లో అరటి, బొప్పాయి పంటల నేలకొరిగాయని వాపోయారు. ఎచ్చెర్ల, రణస్థలం మండలాల్లో కూడా అరటి, మామిడి, బొప్పాయి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రణస్థలంలో 471 ఎకరాల్లో అరటి, 27 ఎకరాల బొప్పాయి పంటకు నష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పూర్తిస్థాయిలో పంట నష్టాన్ని గుర్తించి.. తమకు పరిహారం అందజేయాలని రైతులు కోరారు.

స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కొండములగాం, బంటుపల్లి, కోష్ట, రణస్థలం, చిల్లపేటరాజం, నారువా గ్రామాల్లో పర్యటించారు. పంట నష్టాన్ని పరిశీలించారు. ప్రభుత్వం తరపున రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు శనివారం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా సమస్యలు పరిష్కరించాలని కోరారు. పంట నష్టాన్ని అంచనా వేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.

ఇద్దరికి గాయాలు

పొందూరు మండలం బాణాం గ్రామంలో ఈదురుగాలుల ప్రభావంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఉక్కపోత నుంచి ఉపశమనం పొందేందుకు దళ్ళి నారాయణ, దళ్ళి అప్పలనాయుడు ఆరుబయట కూర్చోగా, వారిపై ఓ షెడ్డు నుంచి రేకులు పడ్డాయి. గాయపడిన వారిద్దరినీ స్థానికులు పొందూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా కిందస్థాయి సిబ్బంది తప్ప వైద్యులు లేరు. దీంతో రిమ్స్‌కు తరలించారు.

చిలకపాలెం–పొందూరు రహదారిలో భారీ వృక్షాలు నేలకొరిగాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఎస్‌ఐ వి.సత్యనారాయణ సిబ్బందితో అక్కడకు చేరుకుని ట్రాఫిక్‌కు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు.

ట్రాన్స్‌కో డీఈఈ ఎస్.శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎచ్చెర్ల మండలంలో 35 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఎచ్చెర్ల, పొందూరు మండలాల్లో 7 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పాడైపోయాయి. 10 చోట్ల విద్యుత్ తీగలపై చెట్లు కూలిపోయాయి. 2 చోట్ల కట్టర్లు తెగిపోయాయి. ఈదురుగాలుల వల్ల రూ. 35 లక్షల వరకు నష్టం వాటిల్లింద'ని తెలిపారు.

# ఉద్యాన పంటలు, విద్యుత్ శాఖకు నష్టం

## చెట్లు నేలవాలి.. స్తంభాలు కూలి
## జిల్లాలో పెనుగాలుల బీభత్సం
## కొనసాగుతున్న విద్యుత్ పునరుద్ధరణ పనులు

మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):గాలులు బీభత్సం సృష్టించాయి. చిన్న వానతో శుక్రవారం రాత్రి మొదలై కొద్ది క్షణాల్లో పెను గాలులుగా మారాయి. దీంతో వ్యవసాయ, విద్యుత్‌శాఖలకు తీవ్ర నష్టం కలిగింది. ఉద్యాన పంటలు నేలవాలాయి. ఎక్కడికక్కడే విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. శనివారం సాయంత్రానికి కూడా చాలా గ్రామాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కాలేదు. పంటల నష్టాలపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు.మేఘం కమ్మిందంటే వర్షం కంటే గాలి భయమే అందరికీ పట్టుకుంది. ఏ చెట్టు కూలుతుందో.. ఏ స్తంభం పడుతుందోనని టెన్షన్ పడుతున్నారు. శుక్రవారం రాత్రి ఇదే జరిగింది. రాత్రి 7 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో పాటు విపరీతమైన గాలి మొదలైంది. పట్టణాల్లో చాలా చోట్ల ఫ్లెక్సీలు, చెట్ల కొమ్మలు విరిగిపోయాయి. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలవాలాయి. దీంతో జిల్లా అంతటా అంధకారం అలముకుంది. మరోవైపు విద్యుత్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి కొన్ని ప్రాంతాలకు తాత్కాలికంగా విద్యుత్ సరఫరా ఇచ్చారు. శనివారం ఉదయం కూడా జిల్లాలోని చాలా ప్రాంతాల్లో విద్యుత్ లేదు. రాత్రి 8 గంటల నాటికి శత శాతం పనులు పూర్తిచేశామని విద్యుత్ శాఖ ఎస్‌ఈ లక్ష్మణ్ రావు తెలిపారు. విద్యుత్‌శాఖకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 600 వరకు స్తంభాలు నేలకొరిగాయని సమచారం. 15 ట్రాన్స్‌ఫార్మర్స్, సుమారు 5 కిలోమీటర్ల పొడవు విద్యుత్ తీగలు తెగికిందపడ్డాయి. 200కు పైగా చెట్ల కొమ్మలు కరెంటు వైర్లపై విరిగిపడ్డాయి. వ్యవసాయశాఖకు సంబంధించి 27 మండలాల్లో 38 ప్రాంతాల్లో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. బొప్పాయి, అరటి, మామిడి, కాయగూరలు దెబ్బతిన్నాయి. నష్టానికి సంబంధించిన నివేదికను జిల్లా అధికార యంత్రాంగానికి అందజేయనున్నట్టు వ్యవసాయశాఖాధికారులు తెలిపారు.

# అతలాకుతలం

**మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వాతావరణంలో వచ్చిన మార్పులతో శనివారం సాయంత్రం పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఉదయం నుంచి భానుడు ప్రతాపం చూపాడు. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయి బలంగా ఈదురుగాలులు వీచి భారీ వర్షం పడింది. అర్ధగంటపాటు వీచిన ఈదురుగాలులకు పాయకరావుపేటలోని షీలానగర్, రాజుగారిబీడు, ఆనందనగర్‌కాలనీ, తాండవ షుగర్ ఏరియా, తదితర ప్రాంతాల్లో సుమారు 30 విద్యుత్ స్తంభాలు నేలకూలగా, పలు వీధుల్లో చెట్లు, చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. పలు ఇళ్లపై ఉన్న సోలార్ పలకలు ఈదురుగాలులకు ఎగిరిపోయి కింద పడ్డాయి. దుర్గాకాలనీలో పెంకుటిల్లుపై వేపచెట్టు విరిగిపడడంతో పైకప్పు కూలిపోయింది. ఈదురుగాలుల ప్రారంభంలో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా రాత్రి 7 గంటల తరువాతగానీ పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

నక్కపల్లి మండలంలో..

గొడిచెర్ల గ్రామంలో కొబ్బరి చెట్టు పడి నిట్లా సతీశ్ పెంకుటిల్లు, అదే గ్రామంలో ఈదురుగాలులకు నల్లల శ్రీను పెంకుటిల్లు దెబ్బతిన్నాయి. రమణయ్యపేటలోని ప్రధాన రహదారి సహా వీధులు, పంట పొలాల్లోనూ పలు చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభం పంటపొలంలో కూలిపోయింది. రేబాక గ్రామంలో భారీ వర్షం కురిసింది. చీడిక కొత్తూరులో సుమారు ఐదు ఎకరాల్లో రైతుల బొప్పాయి తోటలు నేలకొరిగాయి. హైవేకు ఇరువైపులా వున్న పలు మొక్కలు, చెట్ల కొమ్మలు పడిపోయాయి. సుమారు గంట సేపు నక్కపల్లి మండలం ఈదురుగాలుల బీభత్సానికి వణికిపోయింది.

చినరాంభద్రపురంలో ఒకరి మృతి

నక్కపల్లి: మండలంలోని దేవవరం శివారు చినరాంభద్రపురం గ్రామంలో ఈదురుగాలులతో కూడిన వర్షాలకు శనివారం ఒక చెట్టు పడిపోవడంతో పులి రంగబాబు (50)అనే వ్యక్తి మృతి చెందినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. పొలంలో పనిచేస్తుండగా ఒక్కసారిగా వీచిన ఈదురుగాలులకు తాటిచెట్టు అతనిపై పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్టు డీటీ నారాయణరావు చెప్పారు.

## మన్యంలో 10 వేల మందికి పెన్షన్లు




**మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జిల్లాలో పది వేల మందికి కొత్తగా ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు అందనున్నాయి. సహజంగా 60 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ వృద్ధాప్య పెన్షన్ అందిస్తుండగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతన పెన్షన్లకు శ్రీకారం చుట్టలేదు. అయితే ఎన్నికల హామీలను అమలు చేయడంతోపాటు అర్హులైన వారందరికీ ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ అందించాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లపై కాస్త గ్యాప్ తీసుకుందని అధికారులు అంటున్నారు. ఈక్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 60 ఏళ్లు నిండిన వృద్ధులతోపాటు 50 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వృద్ధాప్య పెన్షన్ అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వ కసరత్తు చేస్తున్నది. ఈ మేరకు ఇప్పటికే జిల్లాల వారీగా లబ్ధిదారుల వివరాలను సేకరించిన ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల మందికి లబ్ధిచేకూరుతుందని ఒక అంచనాకు వచ్చింది.పది వేల మందికి లబ్ధి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా జిల్లాలో కొత్తగా 10 వేల మందికి లబ్ధిచేకూరనుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలోని పదకొండు మండలాల్లో వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ, వైద్య పెన్షన్లు పొందుతున్న వారు 73,700 మంది ఉన్నారు. అయితే తాజా ప్రతిపాదనల ప్రకారం జిల్లాలో 60 ఏళ్లు నిండిన కొత్తవారితోపాటు 50 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు మరో 10 వేలు వరకు ఉంటారని అధికారులు అంటున్నారు. వారిలో ఎస్‌టీలు 8,500 మంది, ఎస్సీ, బీసీ కలిపి 1,500 మంది లబ్ధిదారులుంటారని అధికారులు భావిస్తున్నారు.

కొత్త పెన్షన్లతో గిరిజనులకు ఎంతో మేలు

ఇతర ప్రాంతాలతో పోల్చితే గిరిజనులు అత్యంత పేదరికంతో జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో 50 ఏళ్లు నిండిన గిరిజనులకు వృద్ధాప్య పెన్షన్ అందించడం ద్వారా వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నేటికీ గిరిజన ప్రాంతంలో అనేక మంది సొంత భూమి, ఉపాధి అవకాశాలు లేని వృద్ధులున్నారు. ఈ క్రమంలో కొత్త పెన్షన్ విధానంతో ఇన్నాళ్లుగా ప్రభుత్వ సాయానికి నోచుకోని అనేక మంది గిరిజనులు వృద్ధాప్య పెన్షన్ పొందనున్నారు. అలాగే అర్హులైన పలువురు పెన్షన్ లబ్ధిదారులు సైతం ఇప్పటికే అధికారులకు దరఖాస్తులు చేసుకున్నారు. ఈక్రమంలో వారికి సైతం పెన్షన్లు మంజూరయ్యే అవకాశాలున్నాయని అధికారులు అంటున్నారు.

## సీఎం దృష్టికి మత్స్యకారుల సమస్యలు

**మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎచ్చెర్ల నియోజక వర్గం పరిధిలోని మత్స్యకారుల సమస్యలను ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎంని మర్యాదపూర్వకంగా కలిశారు. విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో చేప ట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఆయనతో పాటు మత్స్యకార నాయకుడు దుమ్ము అశోక్ తదితరులున్నారు.




## పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

**మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో నెలకొన్న పరిస్థితుల పేరిట కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను మరోసారి పెంచేసింది. తొమ్మిది రోజుల వ్యవధిలో మూడోసారి ధరలు పెంచడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో జియో పీబీ, నయారా, హిందూస్థాన్ పెట్రోలియం, ఐఓసీ, హెచ్‌పీ సీఎల్, బీపీహెచ్‌పీఎల్ తదితర పెట్రోల్ బంకులు 145 ఉన్నాయి. ఈ బంకుల ద్వారా రోజుకు పెట్రోల్ సుమారు 65వేల లీటర్ల పెట్రోల్, దాదాపు 60 వేల లీటర్ల డీజిల్ విక్రయిస్తున్నారు. ఈ నెల 15న లీటరు పెట్రోల్‌పై రూ. 3.29, డీజిల్‌పై రూ. 3.14 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచేశాయి. దీంతో లీటరు పెట్రల్ ధర రూ. 113.02కి పెరిగింది. డీజిల్ లీటరు రూ. 100.66కి చేరుకుంది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల కారణంగా జిల్లాలో వాహనదారులపై రోజుకు సుమారు రూ. 4.15 లక్షల అదనపు భారం పడింది. దీంతో వాహనదారులు ఆందోళన చెందగా.. ఇంధన సంస్థలు మళ్లీ ఈ నెల 19న లీటరు పెట్రోల్‌పై 86 పైసలు, లీటరు డీజిల్‌పై 83 పైసలు చొప్పున పెంచేశాయి. తాజాగా శనివారం మూడోసారి.. లీటరు డీజిల్‌పై 99 పైసలు, పెట్రోల్‌పై 97 పైసలు చొప్పున పెంచేశాయి. డీజిల్ రూ. 102.68, పెట్రోల్ రూ. 115.04కి చేరుకుంది. దీంతో జిల్లాలో వాహనదారులపై ఒక రోజుకు సుమారు రూ. 6.56 లక్షల అదనపు భారం పడనుంది. ఇందన సంస్థలు ముడిసరుకు బేరల్‌ను దృష్టిలో ఉ ంచుకుని పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రవాణా చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతున్నారు. మరోవైపు విపక్షాలు సైతం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని ఆందోళన చేస్తున్నాయి.

## థ్రిల్లర్ సినిమాను తలపించిన ఘటన

**మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం ఏర్పడిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఘటన కలకలం రేపింది. విద్యుత్ ఉత్పత్తి తర్వాత వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ యార్డ్ నుంచి బయటకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. అయితే ఊహించని విధంగా వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ యార్డ్‌లో సాంకేతిక సమస్య ఏర్పడి షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టంగా పొగ వ్యాప్తించడంతో అప్పుడు విధుల్లో ఉన్న కార్మికులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. బయట నుంచి షార్ట్ సర్క్యూట్ కారణంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని రెండో అంతస్తులోకి సైతం మంటలు వ్యాపించడంతో ఏం జరుగుతోందో అర్థం చేసుకునే లోపే మంటలు, దట్టంగా పొగ అలుముకోవడంతో లోపలున్న కార్మికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఈక్రమంలోనే పలువురు అపస్మారక స్థితికి చేరగా, మరికొందరు గాయపడ్డారు.

తోటి వారిని రక్షించేందుకు సిబ్బంది సాహసం

మంటల సమయంలో విద్యుత్ కేంద్రంలో చిక్కుకున్న తమ తోటి వారిని రక్షించేందుకు సిబ్బంది పెద్ద సాహసమే చేశారు. బయట వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ యార్డ్‌లో మొదలైన మంటలు క్షణాల్లోనే విద్యుత్ కేంద్రంలోకి రావడంతో లోపలున్న వారిని ఎలా రక్షించాలనే దానిపై కాసేపు తోటి సిబ్బంది తర్జనభర్జన పడ్డారు. అయినప్పటికీ ఆలస్యం చేయకుండా తొలుత మొదటి అంతస్తు నుంచి మరో మార్గంలో లోపలకు ప్రవేశించి, రెండో అంతస్తులో అప్పటికే పొగ కారణంగా అపస్మారక స్థితిలో, గాయాలైన వారిని గుర్తించి చాకచక్యంగా బయటకు తీసుకువచ్చారు. ఇంకా ఎవరైనా లోపల ఉన్నారనే అనుమానంతో పరిశీలించి ఎవరూ లేరని నిర్ధారించుకున్న తర్వాతనే విద్యుత్ కేంద్రం నుంచి అందరూ బయటకు వచ్చారు. వెంటనే బాధితులను ప్రత్యేక వాహనంలో లమతాపుట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం క్షతగాత్రులంతా క్షేమంగానే ఉన్నారని అధికారులు తెలిపారు.

గతంలోనూ ఇదే తరహా ఘటన...

మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో గతంలోనూ ఇదే తరహా ఘటన జరిగిందని ఉద్యోగులు తెలిపారు. 2007లోనూ వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ యార్డ్‌లో సాంకేతిక సమస్య ఏర్పడడంతో బయట మాత్రమే మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో జలవిద్యుత్ కేంద్రంలో ఉన్నవారికి ఎటువంటి ఇబ్బందులు కలగలేదు. ఆ సాంకేతిక సమస్య కారణంగా సుమారు నెల రోజులు విద్యుత్ ఉత్పత్తి జరగలేదు. తాజా ఘటన నేపథ్యంలోనూ మరి కొన్ని రోజులు ఇక్కడ విద్యుత్ ఉత్పత్తి జరిగే అవకాశం లేదని కార్మికులు అంటున్నారు. ఈ ఘటనకు గల సాంకేతిక కారణాలను అన్వేషించేందుకు జెన్‌కో అధికారులు ఉన్నత స్థాయి విచారణ చేపడతారని ఉ ద్యోగులు అంటున్నారు. అయితే మాచ్‌ఖండ్ జల విద్యుత్ నిర్మించిన ఏడు దశాబ్దాలు దాటినా ఆధునికీకరణ చేపట్టకపోవడంతో సాంకేతిక సమస్యలు ఏర్పడుతున్నాయని సిబ్బంది ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.



# తరలించేద్దాం!

**మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భామిని మండలం దిమ్మిడిజోల గ్రామ సమీపంలోని వంశధార నదీతీరంలో ఉన్న వివాదాస్పద ఇసుక నిల్వలపై కొందరు కన్నేశారు. వాటి తరలింపునకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం రీచ్‌ల వద్ద రహదారి మరమ్మతులు చేపడుతున్నారు. మరోవైపు నేరడి సమీపంలోని నదీ తీరంలో యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపట్టి భారీగా నిల్వ చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇదీ పరిస్థితి..

– వాస్తవంగా వైసీపీ సర్కారు హయాంలో ఒడిశా అనుమతులతో దిమ్మిడిజోల సమీపంలోని వంశధార నదీ తీరం నుంచి పెద్దఎత్తున ఇసుకను తరలించేవారు. వంశధార నది ఆంధ్రావైపు ఉన్నప్పటికీ ఒడిశా సరిహద్దు అంటూ గతంలో వైసీపీకి చెందిన కొంతమంది నాయకులు అడ్డుగోలుగా ఇసుక దందా సాగించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత ఇసుక విధానం తీసుకురావడంతో ఈ దందాకు బ్రేక్ పడింది. అయితే వైసీపీ నేతల అండదండలతో ఆ ప్రాంతంలో నిల్వ చేసిన ఇసుకను తరలించకుండా అడ్డుకోవాలని స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రెండు రాష్ట్రా లకు చెందిన రెవెన్యూ అధికారులు సరిహద్దులను గుర్తించేందుకు సిద్ధమయ్యారు. ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా యంత్రాంగం, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి అప్పటి పాలకొండ సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్‌రెడ్డి సరిహద్దు సమస్యను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో పలు దఫాలు సర్వే చేపట్టి.. ఇసుక తరలింపును అడ్డుకున్నారు. కాగా సరిహద్దు వివాదం కొలిక్కి రాలేదు. దీంతో గత రెండేళ్లుగా దిమ్మిడిజోల సమీపంలోని వంశధారలో భారీగా ఉన్న ఇసుక నిల్వలు తరలించడానికి వీలు పడలేదు. అయితే తాజాగా కొందరు నాయకులు ఆ ఇసుక నిల్వల తరలింపునకు రెడీ అయ్యారు. తెరవెనుక అధికార, ప్రతిపక్ష నేతలు కలిసి సన్నాహాలు చేస్తు న్నారనే ఆరోపణలు న్నాయి. ఈ మేరకు రీచ్ వద్ద రహదారిని చదును చేసి నదీతీరంలోని ఇసుక నిల్వలను వేరేచోటకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న ఒడిశా గజపతి జిల్లాకు చెందిన అధికారులు ఇటీవల వంశధార నదీతీర ప్రాంతంలో ఇసుక నిల్వలను పరిశీలించారు. వివాదాస్పద ఇసుక నిల్వలను తరలించేందుకు ఎవరు ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో తాత్కాలికంగా తరలింపు నిలిచిపోయింది.

– ఇదిలా ఉండగా మండలంలో పలు ఇసుక ర్యాంప్‌లకు అనుమతులు వచ్చాయని అక్రమా ర్కులు ప్రచారం చేస్తున్నారు. స్థానికుల సహకారంతో ఆయా ర్యాంపులకు వెళ్లేందుకు రహదారులు మరమ్మతులు చేపడుతున్నారు. నేరడి, బిల్లుమడ మధ్యలో యంత్రాల ద్వారా కొండలను తలపించే విధంగా ఇసుకను అక్రమంగా నిల్వ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక నిల్వ చేస్తున్నా మైనింగ్ శాఖాధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై తహసీల్దార్ ఎం.నాగేంద్ర వరప్రసాద్‌ను వివరణ కోరగా.. ప్రస్తుతం ఇసుక ర్యాంప్‌లకు ఎటువంటి అనుమతులు రాలేదన్నారు.



## వారసత్వంగా వచ్చిన స్థలాలకూ లైన్‌క్లియర్

**మే 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పల్లె, పట్టణవాసులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. గ్రామ కంఠంలోని ఇళ్లు, భూములు, వారసత్వంగా వచ్చిన స్థలాలకు రిజిస్ట్రేషన్ చేయాలని నిర్ణయించింది. గ్రామ కంఠంలోని భూములు నిషేధిత జాబితాలో ఉన్నా, అందులో ప్రజల ఇళ్లు, నివాస స్థలాలు ఉన్నా.. సబ్ డివిజన్ చేసి నిర్దిష్ట డాక్యుమెంట్లు ఆధారంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మార్గదర్శకాలు ఇవే...

వెబ్‌ల్యాండ్‌లో గ్రామ కంఠం అని ఉంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి. సర్వే నెంబర్ 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నా, లేకున్నా గ్రామ కంఠం అయితే కచ్చితంగా రిజిస్ట్రేషన్ చేయాలి. 2015లోనే అప్పటి టీడీపీ ప్రభుత్వం దీనిపై జీవో జారీ చేసింది. అయితే 22ఏ నుంచి తొలగించినా, రెవెన్యూ రికార్డుల సబ్ డివిజన్ జరగకపోవడం వల్ల ఇప్పటివరకు ఈ ప్రక్రియ ఆగింది. తాజాగా దీనిపై మార్గదర్శకాలు జారీ కావడంతో గ్రామకంఠం రిజిస్ట్రేషన్‌కు మార్గం సుగమమైంది. లింకు డ్యామెంట్లు లేకపోయినా స్థానిక సంస్థలు జారీ చేసిన హౌస్ ట్యాక్స్ రశీదు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాలి. అర్బన్ ప్రాంతాల్లో ఖాళీ స్థలాలకు లింకు పత్రాలు లేకపోతే వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ వీఎల్‌టీ రిసిప్ట్ ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఖాళీ స్థలాలకు పన్ను రశీదులు, లింకు డాక్యుమెంట్లు లేకపోతే రిజిస్ట్రేషన్ పత్రంలోనే స్వయం ధ్రువీకరణ పత్రం చేర్చాలి. అందులో వారసత్వ వివరాలు, ఆస్తి హక్కు, 22ఏలో ఆ భూమి లేదని రాయాలి. రెవెన్యూ సర్టిఫికెట్లు తెచ్చుకోవాలని రిజిస్ట్రేషన్ అధికారులు ఒత్తిడి చేయకూడదు. నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఈ మార్గ దర్శకాలు అమలులోకి వచ్చాయి. 'గ్రామ కంఠాల్లోని ఇప్పటికే నిర్మించుకున్న ఇళ్లు, ఖాళీ స్థలాలకు సం బంధించి నిబంధనల మేరకు రిజి స్ట్రేషన్ చేస్తున్నాం. దీనిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఈ మేరకు జిల్లాలోని రిజి స్ట్రేషన్ ప్రక్రియ చేపడుతున్నాం. సాధారణ రిజిస్ట్రేషన్ మాదిరిగానే స్టాంప్ డ్యూటీ ఐదు శాతం, ట్రాన్స్‌ఫర్ ఫీజు 1.5 శాతం, ఫీజు ఒక శాతం.. మొత్తంగా 7.5 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేస్తున్నాం.' అని జిల్లా రిజిస్ట్రార్ పార్వతి తెలిపారు.

# సినిమా



## చివరకు అదే జరిగింది: దిల్ రాజు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీ బిజీగా ఉంటున్నాడు. ఫౌజీ, స్పిరిట్, కల్కి2, సలార్ 2 వంట క్రేజీ ప్రాజెక్టులను ప్రభాస్ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో పాటు మరికొందరు స్టార్ డైరెక్టర్లు ప్రభాస్ తో సినిమా చేయడానికి రెడీగా ఉన్నారు. అయితే ప్రభాస్ తన కెరీర్ ప్రారంభంలో ఎక్కువగా యాక్షన్ సినిమాలే చేశాడు. ఈశ్వర్ తో హీరోగా అరంగేట్రం చేసిన డార్లింగ్ రాఘవేంద్ర, వర్షం, అడవి రాముడు, ఛత్రపతి, పౌర్ణమి, యోగి వంటి మాస్ యాక్షన్ సినిమాలతో ఆడియెన్స్ ను అలరించాడు. ఇదే క్రమంలో అతను నటించిన మరో మాస్ మూవీ మున్నా. వంశీ పైడిపల్లి తెరకెక్కించిన ఈ సినిమాలో ఇలియానా హీరోయిన్ గా నటించింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించారు. 2007లో రిలీజైన ఈ సినిమా జస్ట్ యావరేజ్ గా నిలిచింది. అయితే ఇందులో ప్రభాస్ లుక్, ఫైట్స్ అయితే అభిమానులకు తెగ నచ్చేశాయి. అయితే ఈ సినిమాకు సంబంధించి దిల్ రాజు కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 'ప్రభాస్ మా బ్యానర్ లో మొదటిసారి మున్నా సినిమాలో హీరోగా నటించాడు. ఆ సినిమా కంటే ముందు మేము నిర్మించిన చిత్రాలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. దర్శకుడు వంశీ పైడిపల్లి చెప్పిన కథ అద్భుతంగా నచ్చడంతో మున్నా కూడా బ్లాక్బస్టర్ అవుతుందని భావించాం. ఖర్చుకు వెనకాడకుండా సినిమాను బాగానే నిర్మించాం.'

సినిమా పూర్తై థియేటర్లలో విడుదలైంది. అయితే నేను థియేటర్లో సినిమా చూసిన తర్వాత ఎక్కడో తేడా కొట్టినట్టు అనిపించింది. అదే విషయాన్ని ప్రభాస్ కు చెప్పాలని ఆయన దగ్గరకు వెళ్లాను. అప్పటికే కొన్ని సోర్సెస్ నుంచి మంచి రివ్యూలు రావడంతో ప్రభాస్ తన స్నేహితులతో కలిసి ఫుల్ గా ఎంజాయ్ చేస్తున్నారు. అలాంటి సమయంలోనే నేను వెళ్లగా, ప్రభాస్ నా దగ్గరకు వచ్చి 'హిట్ కొట్టేశాం' అని అన్నాడు. దాంతో నేను, ' సినిమా అంత పెద్ద హిట్ అవ్వదు. మహా అయితే యావరేజ్ దగ్గర సినిమా ఆగిపోవచ్చు' అని చెప్పాను. దానికి ప్రభాస్ షాక్ అయ్యి, 'నాకు తెలిసినంతవరకు సినిమా హిట్ అవుతుంది' అని అన్నారు. దానికి నేను 'అలా అయితే అదృష్టమే. కానీ యావరేజ్ కు ఫిక్స్ అయితే బెటర్' అని చెప్పాను. చివరికి నేను చెప్పినట్లే మున్నా యావరేజ్ రిజల్ట్ తో సరిపెట్టకుంది' అని అప్పటి క్షణాలను గుర్తు చేసుకున్నారు దిల్ రాజు.



## పరగడుపున 'ఈ నీరు' తాగితే శరీరమంతా ఏసీలా చల్లబడుతుంది!



ఖరీదైన ఎనర్జీ డ్రింక్స్, జ్యూస్‌లతో పనిలేకుండా కేవలం రూ. 10 బడ్జెట్‌తోనే మీ ఆరోగ్యాన్ని కాపాడుకునే సూపర్ సమ్మర్ హ్యాక్ ఇది. సోంపులో ఉండే చలవ చేసే గుణాలు, ఎండుద్రాక్షలో ఉండే ఐరన్, పొటాషియం వంటి పోషకాలు శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడతాయి. మరి ఈ హెల్తీ డ్రింక్‌ను ఎలా తయారు చేసుకోవాలి? ఎవరెవరు దీనిని తాగకూడదో ఇప్పుడు వివరంగా చూద్దాం... శరీరం చల్లబడి ఎసిడిటీ మాయం వేసవిలో కడుపునొప్పి, గుండెల్లో మంట, ఎసిడిటీ సర్వసాధారణం. సోంపు గింజలలోని సహజసిద్ధమైన చల్లదనం కడుపులోని అధిక ఆమ్లాన్ని తగ్గిస్తుంది. ఎండుద్రాక్ష శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఈ రెండింటి కలయిక వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్లు వేగంగా తగ్గుముఖం పడతాయి.

2. మలబద్ధకం నివారణ.. రక్తం శుద్ధి ఎండుద్రాక్షలో పీచుపదార్థం, సోంపులో జీర్ణ ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ప్రేగుల కదలికలను సులువుగా మార్చి ఉదయమే కడుపు సాఫీగా అయ్యేలా చేస్తాయి. అంతేకాకుండా, ఇది రక్తంలోని మలినాలను తొలగించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీనివల్ల ముఖంపై మొటిమలు, మచ్చలు తగ్గి చర్మం సహజంగా మెరుస్తుంది.

3. డీహైడ్రేషన్ నుండి రక్షణ వేసవిలో విపరీతంగా చెమట పట్టడం వల్ల శరీరం నుండి నీటితో పాటు సోడియం, పొటాషియం వంటి లవణాలు కోల్పోతాము. ఎండుద్రాక్షలో పొటాషియం, ఐరన్ మరియు సోంపులో మెగ్నీషియం ఉండటం వల్ల ఈ నీరు శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను పునరుద్ధరిస్తుంది. దీనివల్ల ఎండదెబ్బ తగలకుండా ఉండి.. అలసట, తలనొప్పి, కాలు నొప్పులు రావు.

4. బరువు తగ్గడానికి సహాయపడుతుంది సోంపు గింజలు మీ శరీర జీవక్రియను పెంచుతాయి. ఇది కడుపు నిండిన అనుభూతిని ఇవ్వడం వల్ల పదేపదే జంక్ ఫుడ్ తినాలనే కోరిక తగ్గుతుంది. ఉదయాన్నే పరగడుపున ఈ నీటిని తాగి, ఒక 30 నిమిషాలు వాకింగ్ చేస్తే నెలలో సులభంగా 2 కిలోల వరకు బరువు తగ్గొచ్చు.

తయారు చేసుకునే విధానం

ఒక గ్లాసు ప్యూర్ వాటర్‌లో 10 నుండి 15 నల్ల ఎండుద్రాక్షలను, ఒక టేబుల్ స్పూన్ సోంపు గింజలను వేసి రాత్రంతా నానబెట్టండి.

ఉదయాన్నే నిద్రలేవగానే ఆ నీటిని వడకట్టి పరగడుపున తాగాలి.

నానిన ఎండుద్రాక్షలను, సోంపును పారేయకుండా నమిలి తినేయడం వల్ల పూర్తి ఫైబర్ శరీరానికి అందుతుంది.

గమనిక: ఈ నీటిని ఫ్రిజ్‌లో పెట్టకూడదు, తాజాగా ఉన్నప్పుడే తాగాలి. ఇందులో ఉప్పు లేదా అదనపు చక్కెర కలపకూడదు.

ఎవరు తాగకూడదు? డయాబెటిస్ ఉన్నవారు: రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు దీనిని తాగే ముందు వైద్యులను సంప్రదించాలి. ఎందుకంటే ఎండుద్రాక్షలో సహజ సిద్ధమైన గ్లూకోజ్ ఉంటుంది.

విరేచనాలు ఉంటే: మీకు ఇప్పటికే మోషన్స్ లేదా విరేచనాలు అవుతుంటే.. రెండు రోజుల పాటు ఈ నీటిని తాగడం ఆపేయాలి. రోజుకు ఒక గ్లాసు మాత్రమే తాగాలి, అంతకంటే ఎక్కువ తాగితే కడుపు ఉబ్బరానికి దారితీయవచ్చు.

మార్కెట్లో దొరికే కెమికల్ ఎనర్జీ డ్రింక్స్‌కు బదులుగా, కేవలం పది రూపాయల వంటింటి వస్తువులతో ఈ వేసవిలో మూడు నెలల పాటు 'కిస్మిస్–సోంపు నీరు' తాగడం అలవాటు చేసుకోండి. ఇది మీ కడుపును చల్లగా ఉంచడమే కాకుండా పూర్తి ఆరోగ్యాన్ని మీ చేతుల్లో పెడుతుంది.

గమనిక: ఈ కథనంలోని అంశాలు అంతర్జాలంలో అందుబాటులో ఉన్న సమాచారం, ఆయుర్వేద నిపుణుల సలహాల ఆధారంగా కేవలం మీ అవగాహన కోసం అందించబడ్డాయి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుని సంప్రదించడం శ్రేయస్కరం.

## వేసవి స్పెషల్ సీజనల్ ఫ్రూట్ మ్యాజిక్



దక్షిణ భారతదేశంలో పనస వినియోగం చాలా ఎక్కువ. ముఖ్యంగా కేరళలో వందల రకాల పనస చెట్లు ఉన్నాయి. సాధారణంగా పనసకాయతో కూరలు, వేపుళ్లు, చిప్స్, అప్పడాలు, స్వీట్లు తయారు చేయడం మనకు తెలిసిందే. అయితే బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ రీసర్చ్  పనసపై పలు పరిశోధనలు చేసి సరికొత్త ఉత్పత్తులను మార్కెట్‌కు పరిచయం చేసింది.

పనస గుజ్జుతో జ్యూస్, చాక్లెట్లు, బిస్కెట్లను రూపొందించింది. ఇందులో ఎలాంటి చక్కెర గానీ, ప్రిజర్వేటివ్స్ (నిల్వ పదార్థాలు) గానీ ఉపయోగించకపోయినా, ఆరు నెలల వరకు పాడవకుండా నిల్వ ఉండేలా శాస్త్రవేత్తలు దీనిని తయారు చేయడం విశేషం. పనస గింజల పిండితో చేసిన బిస్కెట్లు, గోధుమ పిండితో కలిపిన చాక్లెట్లు కూడా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా ప్రాచుర్యం పొందుతున్నాయి.

మటన్‌కు ప్రత్యామ్నాయంగా 'పనస'

కరోనా మహమ్మారి తర్వాత ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన బాగా పెరిగింది. ఈ క్రమంలోనే చాలామంది మాంసాహారానికి బదులుగా పనసను ఉపయోగించడం ప్రారంభించారు. దీంతో పనస బిర్యానీ, పనస కూర, పనస కట్లెట్స్ వంటి వంటకాలకు మార్కెట్లో డిమాండ్ విపరీతంగా పెరిగింది.

పనసకాయకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విభిన్నమైన గుర్తింపు ఉంది. బెంగాల్‌లో పనసను 'గాచ్ పతా' అని పిలుస్తారు. అంటే "గొర్రె చెట్టు" అని అర్థం. పనస ముక్కల ఆకృతి, రుచి దాదాపు మటన్‌లా ఉండటంతో ఆ పేరు వచ్చింది. బీహార్‌లో కాలా మటన్ తరహాలో పనస కర్రీ వండుతారు. అలాగే గోవాలో కొన్ని రకాల సాంప్రదాయ వంటల్లో చేపలకు బదులుగా పనస ముక్కలను ఉపయోగించడం విశేషం. మన తెలుగు రాష్ట్రాల్లో పనస పొట్టు ఆవకూర, పనసకాయ బిర్యానీ, పనస గింజల వేపుడు వంటివి ప్రత్యేక రుచులుగా ఎంతో గుర్తింపు పొందాయి.

ఆరోగ్య ప్రయోజనాలు

ఆరోగ్యానికి రక్షణ కవచంలా నిలిచే ఎన్నో పోషకాలు పనసలో దాగున్నాయి. దీనిని క్రమం తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే.

ఇందులో విటమిన్--సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది.

పనసలో లభించే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఇందులోని సమృద్ధియైన పీచు పదార్థాలు (ఫైబర్) జీర్ణక్రియను వేగవంతం చేసి, మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తాయి.

బీటా కెరోటిన్ అధికంగా ఉండటం వల్ల కంటిచూపు మెరుగుపడటానికి ఇది ఎంతో మేలు చేస్తుంది.

పనసలో ఉండే కాల్షియం, ఐరన్ వంటి ముఖ్యమైన ఖనిజాలు ఎముకలను బలంగా ఉంచడమే కాకుండా, రక్తహీనత రాకుండా కాపాడతాయి.

కేవలం ఒక సాధారణ ఫలంగానే కాకుండా, బిర్యానీలు, స్నాక్స్, హెల్తీ చాక్లెట్ల రూపంలోనూ అలరిస్తున్న పనసను ఈ వేసవిలో అస్సలు మిస్ అవ్వకండి.

## మ్యాచ్ గెలిస్తేనే ప్లేఆఫ్స్ ఆశలు నిలిచేది..!

ఐపీఎల్ లీగ్ దశ ముగింపునకు చేరుకుంటున్న వేళ ప్రతి మ్యాచ్ రెండు జట్లకు ఎంతో ప్రతిష్టాత్మకంగా మారింది. లక్నో హోమ్ గ్రౌండ్ అయిన ఏకానా స్టేడియం పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు, స్లో బౌలర్లకు బాగా సహకరిస్తుంది. ఇక్కడ భారీ స్కోర్లు చేయడం అంత సులువు కాదు. ఈ నేపథ్యంలో టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ జట్టు మొదట ప్రత్యర్థిని తక్కువ పరుగులకే కట్టడి చేయాలనే వ్యూహంతో బరిలోకి దిగుతోంది. మొదట బౌలింగ్ చేయడం ద్వారా పిచ్‌లోని తేమను ఉపయోగించుకుని లక్నో టాప్ ఆర్డర్‌ను దెబ్బతీయాలని పంజాబ్ ప్రణాళికలు రచిస్తోంది.సొంతగడ్డపై సత్తా చాటాలని లక్నో తహతహ..

మరోవైపు లక్నో సూపర్ జాయింట్స్ జట్టు తమ సొంత అభిమానుల మధ్య అద్భుత ప్రదర్శన చేయాలని పట్టుదలతో ఉంది. మొదట బ్యాటింగ్ చేయడం సవాలుతో కూడుకున్నదే అయినప్పటికీ, తమ జట్టులో ఉన్న నాణ్యమైన హిట్టర్లు, నిలకడగా ఆడే ఆటగాళ్లతో ఒక గౌరవప్రదమైన స్కోరును బోర్డుపై ఉంచాలని భావిస్తోంది. ఏకానా మైదానంలో మొదట బ్యాటింగ్ చేసి 160 నుంచి 170 పరుగులు చేసినా అది పోరాడే స్కోరు అవుతుంది. కాబట్టి లక్నో బ్యాటర్లు ఆచితూచి ఆడుతూనే లూజ్ బంతులను బౌండరీలకు తరలించాల్సి ఉంటుంది.

రెండు జట్లలోనూ కీలక మార్పులు..

ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు తమ వ్యూహాలకు పదును పెట్టాయి. మైదానం పరిమాణం, ఇక్కడి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తుది జట్టులో కొన్ని కీలక మార్పులు చేసినట్లు తెలుస్తోంది. పంజాబ్ జట్టు తమ బౌలింగ్ విభాగాన్ని మరింత బలోపేతం చేయగా, లక్నో జట్టు స్పిన్ విభాగంపై ఎక్కువ ఆధారపడుతోంది. ఈ మ్యాచ్‌లో పవర్‌ప్లే ఓవర్లు అత్యంత కీలకంగా మారనున్నాయి. పవర్‌ప్లేలో ఏ జట్టు అయితే పైచేయి సాధిస్తుందో, ఆ జట్టుకు విజయ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు. సొంతగడ్డపై సత్తా చాటాలని లక్నో తహతహ..




మరోవైపు లక్నో సూపర్ జాయింట్స్ జట్టు తమ సొంత అభిమానుల మధ్య అద్భుత ప్రదర్శన చేయాలని పట్టుదలతో ఉంది. మొదట బ్యాటింగ్ చేయడం సవాలుతో కూడుకున్నదే అయినప్పటికీ, తమ జట్టులో ఉన్న నాణ్యమైన హిట్టర్లు, నిలకడగా ఆడే ఆటగాళ్లతో ఒక గౌరవప్రదమైన స్కోరును బోర్డుపై ఉంచాలని భావిస్తోంది. ఏకానా మైదానంలో మొదట బ్యాటింగ్ చేసి 160 నుంచి 170 పరుగులు చేసినా అది పోరాడే స్కోరు అవుతుంది. కాబట్టి లక్నో బ్యాటర్లు ఆచితూచి ఆడుతూనే లూజ్ బంతులను బౌండరీలకు తరలించాల్సి ఉంటుంది.

రెండు జట్లలోనూ కీలక మార్పులు..ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు తమ వ్యూహాలకు పదును పెట్టాయి. మైదానం పరిమాణం, ఇక్కడి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తుది జట్టులో కొన్ని కీలక మార్పులు చేసినట్లు తెలుస్తోంది.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In